గురువారం 12 సెప్టెంబర్ 2024

https://www.telugudesam.org

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు







దేవరపల్లి రోడ్డు ప్రమాదంపై

**సీఎం చంద్రబాబు దిగ్ర్భాంతి**

మృతుల కుటుంబాలకు

రూ.5లక్షల చొప్పున సాయం

7



# నేనున్నా.. న్యాయం చేస్తా!



- మీ కష్టాలు కళ్లారా చూసినవాడిని..
- నష్టాలకు తగిన న్యాయం నా బాధ్యత
- పంట నష్టం పరిహారం పెంచుతాం..
- రైతాంగానికి అండగా ఉంటానని మాటిస్తున్నా
- పారదర్శకంగా.. వరద నష్టాల గణన
- ఇళ్లు, పశు నష్టాలపై 17లోగా పరిహారం
- ప్రకటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు
- కొల్లేరు పరిస్థితిపై సీఎం ఏరియల్ సర్వే

2 లో

# అందరినీ ఆదుకుంటాం

- వరద ముంపు బాధితులకు సీఎం చంద్రబాబు భరోసా
- పంట నష్టానికి హెక్టారుకు రూ.25 వేల పరిహారం
- ఏలేరు ముంపు ప్రాంతాల్లో పర్యటన

3 లో



## పొలిటికల్ పెన్‌కౌంటర్



తప్పుచేసి అరెస్టై జైలుకెళ్లిన నందిగం సురేషును పరామర్శించిన జగన్.. లక్షలాది జనం పీకల్లోతు కష్టంలోవుంటే పలకరించడానికి కూడా రాలేకపోయాడు. అలాంటిది దళితుడిని అరెస్ట్ చేస్తారా? అంటూ సీఎం చంద్రబాబుపై పెత్తందారు వార్నింగులివ్వడం సిగ్గుచేటు.

జగనుచూడ ఎర్రదిబ్బ  
చంద్రబాబు ఎవరెస్టు!  
వార్నింగులు ఇస్తున్నడు..  
పెచ్చుమీరి క్రాకిస్టు...!?

నందిగంపై ఉన్న ప్రేమ  
జైలుకెళ్లి.. పంచిస్తివి..  
జనంపైన ఏదిమామ..?  
వరదలోన ముంచేస్తివి..!!

ఏడనుంచి పుట్టె బాసు  
దళితులపై అంత లవ్వు?  
ఊచకోత కోసినపుడు...  
కానలేద.. వొంటి కొవ్వు!!

పెనుకుట్రలు, కుతంత్రాలు  
ఫ్యానుగాళ్ల... మూలధనం  
సంప్రదాయ తీరునొదిలి  
దారితప్పె.. రాజకీయం!!

-మహాదేవ

## స్పందించిన హృదయాలు

- వరద బాధితులకు విరివిగా విరాళాలు
- మంత్రి లోకేష్‌కు చెక్కులు అందజేత



- వివరాలు 4 లో..

## నష్టాలపై లెక్కలు!

- రంగంలోకి దిగిన కేంద్ర బృందం
- క్షేత్రస్థాయిలో నష్టాల అధ్యయనం
- రెండు బృందాలుగా సాగిన పర్యటన
- కృష్ణా, గుంటూరు జిల్లాల పరిశీలన
- వెంటుండి.. పరిస్థితిని వివరించిన అధికారులు



- వివరాలు 8 లో..

రైతుకు తక్షణ సాయానికి

## డిజిటల్ అప్లికేషన్



- దేశంలోనే తొలిసారి రాష్ట్రంలో పెట్టుబడి రాయితీలో సేవలు
- వ్యవసాయ, ఉద్యాన పంటల నష్టం రూ.381.75 కోట్ల అంచనా
- వరి రైతుకు ముఖ్యమంత్రి రూ.10 వేల ప్రకటనతో అదనపు సాయం
- పంట దిగుబడి సమయంలో బీమాతో అన్నదాతకు మరింత తోడ్పాటు
- నూతన విధానంపై వ్యవసాయాధికారులతో మంత్రి అచ్చెన్న టెలీ కాన్ఫరెన్స్

9

నష్టం జరిగింది..

## న్యాయం చేయండి!!

- విపత్తు తీవ్రతను దృష్టిలో పెట్టుకుని నష్టాల గణన
- కేంద్ర బృందానికి విన్నవించిన ఆర్పీ సిసోడియా
- రూ.6,882 కోట్ల నష్టంగా ప్రాథమిక అంచనా



- వివరాలు 8 లో..

బాధితులను పట్టించుకోకపోగా

### ప్రభుత్వంపై విమర్శలా?

మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ధ్వజం



- వివరాలు 9 లో..

వరద బాధితులకన్నా

### జైలులో ఉన్న వ్యక్తి ముఖ్యమా?

ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు

10

### ఆ బోట్లు వైసీపీ వాళ్లవే!

ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్ కుమార్, గల్లా మాధవి

12

### అక్టోబర్ నుంచి నూతన మద్యం విధానం

- తక్కువ ధరకు నాణ్యమైన మద్యం
- ఆరు రాష్ట్రాల మద్యం విధానాలపై అధ్యయనం
- మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడి

10



చైతన్యరథం

# నేనున్నా.. న్యాయం చేస్తా!




- మీ కష్టాలు కళ్లారా చూసినవాడిని..
- నష్టాలకు తగిన న్యాయం నా బాధ్యత
- పంట నష్టం పరిహారం పెంచుతాం..
- రైతాంగానికి అండగా ఉంటానని మాటిస్తున్నా
- పారదర్శకంగా.. వరద నష్టాల గణన
- ఇళ్లు, పశు నష్టాలపై 17లోగా పరిహారం
- ప్రకటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు
- కొల్లేరు పరిస్థితిపై సీఎం ఏరియల్ సర్వే

ఏలూరు (చైతన్య రథం): వరదలలో నష్టపోయిన ప్రతీ ఒక్కరికీ న్యాయం జరిగేలా బాధ్యత తీసుకుంటామని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఏలూరు జిల్లాలో వరదల నష్టాన్ని బుధవారం హెలికాప్టర్‌లో ఏరియల్ సర్వేలో పరిశీలించారు. ఏలూరులోని సర్ సిఆర్ రెడ్డి డిగ్రీ కాలేజీ ఆడిటోరియంలో కొల్లేరు, ఉప్పుటేరు, తమ్మిలేరు వరద పరిస్థితిపై అధికారులతో సమీక్షించారు. అనంతరం బాధితుల కష్టాలను తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో వరదల వల్ల సంభవించిన నష్టాలను పారదర్శకతతో, జవాబుదారీతనంతో లెక్కిస్తామన్నారు. కష్టాలను కళ్లారా చూశానని, నష్టపోయిన ప్రతీ ఒక్కరికీ న్యాయం జరిగేలా బాధ్యత తీసుకుంటామన్నారు. 70 రోజులు తర్వాత చేతికి పంట వచ్చే సమయంలో దెబ్బతగిలితే వరి రైతుల బాధ ఎంత భయానకంగా ఉంటుందో అర్థం చేసుకోగలనని రైతాంగాన్ని ఊరడించారు. పంట నష్టపోయిన వరి రైతాంగానికి 2019కి ముందు తాము హెక్టారుకు 16 వేల పరిహారం అందించామని, గత ప్రభుత్వం కేవలం వెయ్యి మాత్రమే పెంచిందన్నారు. అయితే తాము ఈసారి హెక్టారుకి పంటనష్టం రూ.17 వేలు నుంచి రూ.25వేలకు పెంచి అందిస్తామని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. వరికి ఎకరాకు రూ.10 వేలు పంటనష్ట పరిహారం ఇస్తామన్నారు. పంట సాగుచేసే వారిలో 70 శాతానికి పైగా కౌలు రైతులే ఉన్నారని, వారికి అండగా ఉండేలా ఇన్‌పుట్ సబ్సిడీ నేరుగా కౌలు రైతుల అక్కౌంట్‌లోకి జమ చేస్తామన్నారు. వ్యవసాయరంగం, ఉద్యానరంగంలో వరదల కారణంగా నష్టపోయిన రైతులకు, పశువులు చనిపోయి, ఇళ్లుకూలి నష్టపోయిన ప్రతిఒక్కరికీ ఈనెల 17లోపు నష్ట పరిహారం ఇచ్చి ఆదుకుంటామన్నారు. భవిష్యత్తులో వరదలు, తుపానులవంటి వైపరీత్యాలను మరింత సమర్థవంతంగా ఎదుర్కొనేలా ప్రణాళిక రూపొందిస్తామన్నారు. వరదలు మాపింగ్ చేస్తామన్నారు. వరదల సమయంలో ప్రజలను మరింత అప్రమత్తం చేసేలా ముందస్తు చర్యలు తీసుకుని నష్టాలను నివారిస్తామన్నారు. కృష్ణానదిలో ఊహించని వరదవచ్చి నిన్నటికి 10 రోజులైందని, గత ప్రభుత్వం తప్పిదాలవల్ల బుడమేరు ఇంతలా ఉప్పొంగి ప్రజలు కష్టాలపాలు అయ్యారన్నారు. ఎక్కడచూసినా బుడమేరు ఆక్రమణలు, మరోవైపు గత ఐదేళ్ల వైసీపీ పాలనలో డ్రెయిన్ల మరమ్మత్తులు చేపట్టకుండా, కాల్వలు తవ్వకుండా నిర్లక్ష్యం చేశారన్నారు. బుడమేరు ఆధునీకరణకు గతంలో తాము అనుమతులిస్తే రాజకీయ కారణాలతో వాటిని రద్దు చేసి బుడమేరు మొత్తం ఆక్రమణకు గురి చేశారన్నారు. గత ప్రభుత్వం చేసిన పాపాలు ప్రజలకు శాపాలుగా మారాయన్నారు. మరో వైపు 11 లక్షల 90 వేల క్యూసెక్కుల నీరు డిశ్చార్జి సామర్థ్యం ఉండేలా ప్రకాశం బ్యారేజీని 70 ఏళ్ల క్రితం నిర్మించబడిందన్నారు. ఆ తర్వాత కాలంలో బ్యారేజీ ఎగువన ఎన్నో ప్రాజెక్టులు వచ్చాయని.. అయినా ఇంత భారీస్థాయిలో వరద వచ్చిందంటే అది వాతావరణంలో వస్తున్న పెనుమార్పులకు సంకేతమన్నారు. బుడమేరులో ఐదు రోజులు ఇరిగేషన్ మంత్రి నిమ్మలరామానాయుడు అక్కడే వుండి గండ్లు పూడ్చివేతను సమర్థంగా నిర్వహించారన్నారు. కాబట్టే వరదను కంట్రోల్ చేయగలిగామన్నారు. అలాగే రేయింబవళ్లు రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార మంత్రి కొలుసు పార్థసారథి ఎంతో కష్టపడ్డారన్నారు. వరద సహాయ చర్యల్లో కష్టపడిన ప్రతిఒక్కరికీ ముఖ్యమంత్రి అభినందనలు తెలిపారు. 11 లక్షల 40 వేల క్యూసెక్కుల నీరు ప్రకాశం బ్యారేజికి వస్తుంటే 40 టన్నుల బరువుండే మూడు బోటులను ఒకదానికొకటి తాడుకట్టి ప్రత్యర్థులు వదిలారని, బ్యారేజీ దెబ్బతినివుంటే లంక గ్రామ ప్రజల పరిస్థితి ఏమయ్యేదని ప్రశ్నించారు. తమ హయాంలో రౌడీలు లేకుండా చేశామని.



రాయలసీమలో ఫురానాయకులు లేకుండా చేశామని.. అదేవిధంగా మత విద్వేషాలు లేకుండా మెరుగైన పాలన అందించామన్నారు. తిరుమల బ్రహ్మోత్సవాల్లో తనపై బాంబులతో దాడి చేసినా ప్రజల కోసం ప్రాణాలను పట్టించుకోకుండా ముందుకు వెళ్లామన్నారు. గత ప్రభుత్వ పాలనలో చేసిన అప్పులకు రాష్ట్ర సంపాదన వడ్డీకి కూడా సరిపోని పరిస్థితి తెచ్చారని గత ప్రభుత్వ పాలనా విధానాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గోదావరి జిల్లాలు ఎప్పుడూ తమకు అండగా ఉన్నాయన్నారు. పోలవరం రాష్ట్రానికి ఒకవరమని పేర్కొంటూ.. పోలవరం పూర్తయి నదులు అనుసంధానిస్తే.. రాష్ట్రానికి కరువనేది ఉండదని ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. పోలవరం నిర్మాణానికి రూ.12 వేల కోట్లు కేంద్రంతో ఒప్పించి విడుదల చేయించామన్నారు. త్వరలోనే పోలవరం పనులు ప్రారంభిస్తామన్నారు. చింతలపూడి లిఫ్టు పనులు పూర్తిచేసి రెండు జిల్లాలకు నీళ్లిస్తామని హామీ ఇచ్చారు. ఒకప్పుడు హెలీకాప్టర్ ద్వారా రెస్క్యూ చర్యలు చేయగా.. ఇప్పుడు డ్రోన్ ద్వారా చేస్తున్నామన్నారు. టెక్నాలజీలో ఎలాంటి మార్పులు వచ్చినా ఆ మార్పులను అందిపుచ్చుకొని ముందుకు వెళ్తున్నామని చంద్రబాబు అన్నారు.

### ఏలూరుకు చంద్రబాబు వరాలు...

తమ్మిలేరు వరద వల్ల ప్రతిసారీ ముంపునకు గురై.. రాక పోకలకు ఇబ్బందిగావున్న నేపథ్యంలో.. శనివారపుపేట కాజ్‌వే వద్ద రూ.15 కోట్ల రూపాయలతో బ్రిడ్జి నిర్మాణానికి సీఎం చంద్రబాబు ఆమోదం తెలిపారు. త్వరలో పనులు చేపడతామన్నారు. పెదపాడు లోయర్ డ్రెయిన్లు రిపేరు చేస్తే ముంపు ప్రమాదం తప్పుతుందని అడిగారని.. అలాగే అన్ని డ్రెయిన్లు మరమ్మత్తులు చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

### ప్రభుత్వ యంత్రాంగానికి అభినందనలు..

నేను బురదలో దిగాను కాబట్టి అధికారులు కూడా బురదలోకి దిగారన్నారు. జెసిబీలు ఎక్కాను, ట్రాక్టర్లు కూడా ఎక్కాను. బాధితులకు అండగా ఉంటామని భరోసా కల్పించామన్నారు. ప్రజలంతా శభాష్ అనేలా ప్రభుత్వ యంత్రాంగం కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు కొలుసు పార్థసారథి, నిమ్మల రామానాయుడు, ఏలూరు ఎంపీ పుట్టా మహేష్‌కుమార్, ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి), డా.కామినేని శ్రీనివాస్, చింతమనేని ప్రభాకర్, పత్సమట్ల ధర్మరాజు, కనుమూరి రఘురామ కృష్ణంరాజు, నగర మేయర్ షేక్ నూర్జాహాన్ పెదబాబు, జిల్లా కలెక్టర్ కె వెట్రిసెల్వి, జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివకిషోర్, జాయింట్ కలెక్టర్ పి ధాత్రిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





చైతన్యరథం



# అందరినీ ఆదుకుంటాం

- వరద ముంపు బాధితులకు సీఎం చంద్రబాబు భరోసా
- పంట నష్టానికి హెక్టారుకు రూ.25 వేల పరిహారం
- ఏలేరు ముంపు ప్రాంతాల్లో పర్యటన

కాకినాడ(చైతన్యరథం): ఏలేరు వరద ముంపులో నష్టపోయిన అందరినీ ఆదుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు భరోసా ఇచ్చారు. కాకినాడ జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో బుధవారం సీఎం చంద్రబాబు పర్యటించారు. కిర్లంపూడి మండలం రాజుపాలెం గ్రామంలో వరద నీటిలోనే బాధితుల వద్దకు వెళ్లి పరామర్శించారు. అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడుతూ వరద బాధితుల కష్టాలను స్వయంగా చూశాను.. అందరినీ ఆదుకుంటానన్నారు. వరదల వల్ల ప్రజలకు నష్టం జరిగింది. ఏలేరు రిజర్వాయర్‌కు ఒకేసారి 47 వేల క్యూసెక్కుల వరద వచ్చింది. అధికంగా వరద రావడంతో పలు ప్రాంతాలు నీట మునిగాయి. కలెక్టర్ సమయస్ఫూర్తిగా వ్యవహరించడంతో నష్టం తగ్గింది. గత ప్రభుత్వం ప్రాజెక్టుల నిర్వహణను సక్రమంగా చేయలేదు. ఈ జిల్లాలో ఇటీవలి వరదల్లో 65 వేల ఎకరాల్లో పంట పొలాలు దెబ్బతిన్నాయి. వరదల వల్ల నష్టపోయిన పంట పొలాలకు హెక్టారుకు రూ.25 వేల పరిహారం ఇస్తాం. ఈ నెల 17వ తేదీలోపు బాధితులకు పరిహారం అందిస్తాం. ప్రకృతి విపత్తులను నియంత్రించలేము. కానీ నష్టపోయిన ప్రజలను ఆదుకోవాల్సిన బాధ్యత మాపై ఉంది. ప్రజాహితం కోసమే ఎన్డీఏ ప్రభుత్వం పనిచేస్తుంది. ఇటీవలి ఎన్నికల్లో ఏకపక్షంగా ఎన్డీఏ అభ్యర్థులను గెలిపించిన ప్రజలను ఆదుకోవాల్సిన బాధ్యత మాపై ఉంది. గత ప్రభుత్వ హయాంలో కనీసం పూడికతీత పనులు కూడా చేయలేదు. మేం పెత్తందారులం కాదు.. ప్రజా సేవకులం. కొత్తగా యాప్‌ను తయారుచేస్తున్నాం. ఆయాప్ ద్వారా ప్రజలు నేరుగా నాకు సమాచారం పంపించవచ్చు. ప్రజలకు, సీఎంకు మధ్య మధ్యవర్తులు ఎవరూ ఉండరని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.






















చైతన్యరథం

# స్పందించిన హృదయాలు

## వరద బాధితులకు విరివిగా విరాళాలు | మంత్రి లోకేష్‌కు చెక్కులు అందజేత

అమరావతి(చైతన్యరథం): వరద బాధితులను ఆదుకునేందుకు పలువురు దాతలు ముందుకొచ్చారు. సచివాలయంలోని 4వ బ్లాక్‌లో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌ను బుధవారం కలిసి పలువురు చెక్కులు అందజేశారు.

డిక్సన్ గ్రూప్ (Dixon group) తరపున రూ.1 కోటి చెక్‌ను కంపెనీ ప్రతినిధులు అందించారు.

నెక్కంటి సీ ఫుడ్స్ రూ.1 కోటి.

శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి రైస్ మిల్లర్ల అసోసియేషన్ రూ.25 లక్షలు, రేస్ పవర్ సంజయ్ గుప్తా రూ.25 లక్షలు.

ఎమ్మెల్సీ రామ్ గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కర్నూలుకు చెందిన డాక్టర్ కేవీ సుబ్బారెడ్డి రూ.11 లక్షలు.

హీరో సాయి ధరమ్ తేజ్ రూ.10 లక్షలు.

ముప్పవరపు వీరయ్య చౌదరి రూ.5 లక్షలు.

ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆధ్వర్యంలో ఆల్ఫా ఇన్స్టిట్యూట్ రూ. 5 లక్షలు, రైతులు, కార్యకర్తలు కలిసి రూ.5 లక్షలు.

రక్ష హాస్పిటల్స్ నాగరాజు రూ. 5 లక్షలు.

మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పెద్ది వంశీ కృష్ణ, పెద్ది విక్రమ్ కలిసి రూ.3 లక్షలు

చదలవాడ చంద్రశేఖర్ రూ. 3 లక్షలు.

జర్నలిస్టు జాఫర్ రూ. 1 లక్ష.

మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి, దామచర్ల సత్య ఆధ్వర్యంలో సంధ్యా ఆక్వా రూ.కోటి, కొండెపి నియోజకవర్గం ప్రజలు, రైతులు తరపున రూ.6. 80 లక్షలు.

భీమవరపు శ్రీకాంత్ రూ.2 లక్షలు

ఆశా బాల రూ.1.8 లక్షలు

వి. జ్యోతి రూ. లక్ష

కాగా వరద బాధితులను ఆదుకునేందుకు సహాయం చేసిన అందరికీ మంత్రి నారా లోకేష్ కృతజ్ఞతలు తెలియజేశారు


















# వెల్లువెత్తిన దాతృత్వం!

## వరద బాధితులకు భారీగా విరాళాలు | సీఎం చంద్రబాబుకు చెక్కులిచ్చిన దాతలు

అమరావతి (చైతన్య రథం): వరద బాధితులకు సాయం అందించేందుకు బుధవారం కూడా దాతలు పెద్దఎత్తున తరలివచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని రాష్ట్ర సచివాలయంలో కలిసి పలువురు విరాళాలు అందజేసి దాతృత్వం చాటుకుంటున్నారు. వ్యాపార ప్రముఖులు, పార్టీ నేతలతో పాటు సామాన్యులు సైతం విరాళాలు అందించేందుకు ముందుకొచ్చారు. వీరికి సీఎం చంద్రబాబు నాయుడు ధన్యవాదాలు తెలిపారు. సమాజం నుంచి ఇంత స్పందన వస్తుందని తాను ఊహించలేదన్నారు. స్కూలు పిల్లలుసైతం కదలివచ్చి విరాళాలు ఇవ్వడం గొప్ప విషయమని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. విరాళాలు అందించిన వారిలో.... సంధ్యా మెరైన్స్ తరఫున కెవి ప్రసాద్ రూ.కోటి, జీవీపీఆర్ ఇంజనీర్స్ లిమిటెడ్ ఛైర్మన్ జీఎస్‌పి వీరారెడ్డి, ఎండి శేఖర్‌రెడ్డి రూ.కోటి, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ఛైర్మన్ సత్య ప్రకాష్ సింగ్ రూ.86 లక్షలు, వైశాఖీ ఫౌండేషన్ తరఫున ఎల్లంకి రవికుమార్ రూ.50 లక్షలు, దర్శి అసెంబ్లీ నియోజకవర్గం ప్రజల తరఫున రూ.37,16,200 రూపాయల విరాళం ముఖ్యమంత్రికి అందచేశారు. అలాగే, దర్శి అసెంబ్లీ నియోజకవర్గ టీడీపి నాయకులు గొట్టిపాటి లక్ష్మి రూ.10 లక్షలు, అమెరికా కమ్మ సంఘం తరఫున శ్రీనివాస్ వుయ్యూరు, కాకర్ల శ్రీనివాస్, కొల్ల అశోక్ బాబులు రూ.30 లక్షలు, మోడల్ డైరీ ఎండి పి ధనప్రకాష్ రూ.30 లక్షలు, మణిపాల్ హాస్పిటల్స్ క్లస్టర్ డైరెక్టర్ డా. సుధాకర్ కంఠిపూడి, అసోషియేట్ డైరెక్టర్ జె.రామాంజనేయ రెడ్డి రూ.25 లక్షలు, ఆఫ్రికా కెన్యా టీడీపి తరఫున బొబ్బా శివప్రకాష్ రూ.20 లక్షలు, హైద్రాబాదుకు చెందిన ది సిటిజన్ కో-అపరేటివ్ సొసైటీ ఛైర్మన్ రాజు, ఎం.డి. కె.వి.సుబ్బయ్య రూ.10 లక్షలు, విజయవాడ ఆర్థోపెడిక్స్ సొసైటీ తరఫున డా.వాసు రూ.5లక్షలు, ఎ.చంద్రమౌళి, పి పార్థసారథి చెరో ఐదు లక్షలు, అమరావతి రోటరీ క్లబ్ తరఫున డా.హర్ష రూ.3లక్షలు విరాళాలు ముఖ్యమంత్రికి అందచేశారు. గుంటూరు డా.కె.ఎల్.పి.పబ్లిక్ స్కూల్ విద్యార్థులు రూ.1,84,500లు, స్టేట్ కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ అమరావతి ప్రెసిడెంట్ పి నాగేశ్వరరెడ్డి రూ.1,15,000లు, రూ.1,00,116 చొప్పున ఇస్రో రిటైర్డ్ వెల్ఫేర్ అసోసియేషన్ తరఫున జి వెంకటేశ్వర్లు, సిహెచ్ మస్తాన్ రావు, రూ.లక్ష చొప్పున కె నిషాంత్, డాక్టర్ తరు కాకాని, సిహెచ్ ఖాజావలి, విజయవాడ రాయల్ హాస్పటల్స్ తరఫున డా రాజశేఖర్ రెడ్డిలు ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళాలు అందించారు.


సంధ్యా మెరైన్స్ తరపున కెవి ప్రసాద్ రూ.1.00 కోటి


జివిపిఆర్ ఇంజనీర్స్ లిమిటెడ్ ఛైర్మన్ జి.ఎస్.పి. వీరారెడ్డి, ఎండి శేఖర్‌రెడ్డి కోటి


ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ఛైర్మన్ సత్య ప్రకాష్ సింగ్ రూ.86 లక్షలు


వైశాఖీ ఫౌండేషన్ తరపున ఎల్లంకి రవికుమార్ రూ.50 లక్షలు


దర్శి అసెంబ్లీ నియోజకవర్గం ప్రజల తరపున రూ.37,16,200 లక్షలు


అమెరికా కమ్మ సంఘం తరపున శ్రీనివాస్ వుయ్యూరు, కాకర్ల శ్రీనివాస్, కొల్ల అశోక్ బాబు రూ.30 లక్షలు


మణిపాల్ హాస్పిటల్స్ క్లస్టర్ డైరెక్టర్ సుధాకర్ కంటిపూడి, అసోషియేట్ డైరెక్టర్ జె.రామాంజనేయరెడ్డి రూ.25 లక్షలు



మోడల్ డెయిరీ ఎండీ పి.ధన ప్రకాష్ రూ.30 లక్షలు


కె.ఎల్.పి.పబ్లిక్ స్కూల్, గుంటూరు విద్యార్థులు రూ.1,84,500

# వరద బాధితులకు భారీగా విరాళాలు

## సీఎం చంద్రబాబుకు చెక్కులిచ్చిన దాతలు





















# దేవరపల్లి రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు దిగ్భ్రాంతి

## - లారీ బోల్తా, ఏడుగురు మృతి

అమరావతి(చైతన్యరథం): తూర్పుగోదావరి జిల్లా, దేవరపల్లి మండలం, చిలకావారిపాకలు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. లారీ బోల్తా కొట్టిన ఈ రోడ్డు ప్రమాదంలో ఏడుగురు మృతి చెందడంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. లారీలో ప్రయాణిస్తున్న కూలీలు ప్రమాదంలో ప్రాణాలు



కోల్పోవడం తనను కలచివేసిందని సీఎం అన్నారు. గాయపడిన వారికి అందుతున్న వైద్యంపై సిఎం ఆరా తీశారు. మంచి వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. జీడిపిక్కల లోడ్‌తో లారీ వెళుతుండగా అర్ధరాత్రి ఈ ప్రమాదం జరిగింది. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని సిఎం అన్నారు. ఏలూరు జిల్లా టి.నరసాపురం మండలం బొర్రంపాలెం గ్రామం నుంచి జీడిపిక్కల లోడుతో బయలుదేరిన మినీ లారీ మంగళవారం అర్ధరాత్రి దాటిన చిలకావారిపాకలు సమీపంలో అదుపుతప్పి పంటబోదెలోకి వాహనం దూసుకెళ్లి తిరగబడింది. ఈ ప్రమాదంలో ఏడుగురు అక్కడికక్కడే మృతిచెందారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాద సమయంలో వాహనంలో డ్రైవర్ కాకుండా 9 మంది ఉన్నారు. గాయపడిన ఇద్దరిని ఆస్పత్రికి తరలించారు. వారిలో ఒకరు ఘంటా మధు (తాడిమళ్ల) కాగా, మరొకరి వివరాలు తెలియాల్సి ఉంది. ప్రమాదం తర్వాత డ్రైవర్ పరారయ్యాడు.

### దురదృష్టకరం: పవన్

ఈ ఘటన బాధాకరమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. జీడిపిక్కలు రవాణా చేసే వాహనం బోల్తాపడటంతో



అందులో ఉన్న జట్టు కార్మికులు చనిపోయినట్లు సమాచారం అందిందని తెలిపారు. కష్టజీవులు ప్రమాదంలో చనిపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. వారి కుటుంబాలకు పవన్ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రభుత్వం బాధిత కుటుంబాలను తగిన విధంగా ఆదుకుంటుందని చెప్పారు.

### రూ.5లక్షలు చొప్పున తక్షణ సాయం

నిడదవోలు: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఏడుగురి కుటుంబాలను కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్ రాజు, నిడదవోలు మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు బుధవారం పరామర్శించారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని తెలిపారు. ప్రమాద విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో తక్షణ సాయం కింద సీఎం సహాయ నిధి నుంచి ఒక్కొక్క కుటుంబానికి రూ.5 లక్షల మంజూరు చేశారని చెప్పారు. ఎవరి వద్ద పనిచేయడానికి వెళ్లారో ఆ వ్యాపారులు కూడా ఒక్కో కుటుంబానికి రూ.3 లక్షల ఇవ్వడానికి అంగీకరించారని తెలిపారు. వీటితోపాటు ఈ- శ్రమ పథకం, చంద్రన్న బీమా పథకాల ద్వారా అర్హులైన వారికి ప్రభుత్వం నుంచి పరిహారం మంజూరయ్యేలా కృషి చేస్తామని చెప్పారు. భవిష్యత్తులో కూడా బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసానిచ్చారు.

## చెక్కులు అందజేసిన మంత్రి దుర్గేష్

బుధవారం రాత్రి జిల్లా కలెక్టర్ ప్రశాంతితో కలిసి నిడదవోలు మండలం తడిమళ్ళ గ్రామంలోని మృతుల ఇళ్ళ వద్దకు వెళ్లి ప్రభుత్వం ప్రకటించిన ఆర్థిక సహాయాన్ని మంత్రి కందుల దుర్గేష్ అందజేశారు. ప్రభుత్వం తరపున ప్రతి కుటుంబానికి రూ.5 లక్షలు చొప్పున చెక్కులను అందచేశారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని భరోసా కల్పించారు. లారీ బోల్తాపడి నిడదవోలు అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన రోజువారి కూలీలు 7 గురు మరణించడం అత్యంత బాధాకరమన్నారు. ఈ వార్త తన మనసును కలచివేసిందని, బాధిత కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేసేందుకు బెంగళూరు నుంచి హుటాహుటిన నియోజకవర్గానికి చేరుకున్నట్లు తెలిపారు. బాధిత కుటుంబాలకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని, ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుటుందని భరోసా ఇచ్చారు. గాయపడిన వారికి అందుతున్న వైద్య సేవలపై మంత్రి దుర్గేష్ ఆరా తీశారు. మంచి వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. జీడిపిక్కల లోడ్‌తో లారీ వెళుతుండగా అర్ధరాత్రి ఈ ప్రమాదం జరిగిందని, బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.



## వరద బాధితులకు పొన్నలూరు మండల

# తెలుగు తమ్ముళ్ల విరాళాలు

### మంత్రి డోలా, దామచర్ల సత్య ఆధ్వర్యంలో మంత్రి నారా లోకేష్‌కు అందజేత



జయవాడ(చైతన్యరథం): విజయవాడ వరద బాధితులకు కొండపి నియోజకవర్గం పొన్నలూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తమ వంతుగా విరాళాలు అందజేశారు. బుధవారం నాడు వెలగపూడి సచివాలయంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దామచర్ల సత్య ఆధ్వర్యంలో మంత్రి నారా లోకేష్‌ను కలిసి చెక్కులు అందజేశారు. పొన్నలూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు ఆధ్వర్యంలో మండల పార్టీ తరపున రూ. 5,80,000, పైరెడ్డిపాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ తరపున రూ.81,000, పసల వెంకట్రావు రూ.50,000, సంతనూతలపాడు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు ఎనికపాటి కృష్ణ రూ.50,000 చెక్కులను అందజేశారు. సీఎం చంద్రబాబు పడుతున్న కష్టానికి ఉడతా భక్తిగా తమ వంతు సాయం చేశామన్నారు. ఈ సందర్భంగా విరాళాలు అందజేసిన నాయకులు, కార్యకర్తలను నారా లోకేష్ అభినందించారు. అనంతరం మంత్రి డోలా, దామచర్ల సత్య మాట్లాడుతూ... సమాజ సేవ చేయడంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎప్పుడూ ముందుంటారని, మానవతా దృక్పథంతో ముందుకొచ్చి వరద బాధితులకు విరాళాలు ఇవ్వడం అభినందనీయమని పేర్కొన్నారు.

# అటవీ సంపద పరిరక్షణలో సిబ్బంది త్యాగాలు ఎనలేనివి

## - ఉప ముఖ్యమంత్రి పవన్

అమరావతి(చైతన్యరథం): అటవీ సంపద పరిరక్షణలో సిబ్బంది త్యాగాలు ఎనలేనవని ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 37,421 చ.కి.మీ. సుసంపన్నమైన అటవీ సంపద ఉంది. శ్రీగంధం, ఎర్ర చందనం లాంటివి విలువైన వృక్ష జాతులు... అద్భుతమయిన వన్య ప్రాణులు మన అడవుల్లో ఉన్నాయి. అమూల్యమైన ఈ సహజ సంపదను అవిశ్రాంతంగా పరిరక్షించడంలో అంకిత భావంతో కూడిన మన రాష్ట్ర అటవీ సిబ్బంది ముందంజలో ఉన్నారు. ఈ వనరులను కాపాడుకునే క్రమంలో, ధైర్యవంతులైన అటవీ సిబ్బందిలో కొందరు ప్రాణ త్యాగం చేశారు. ఖేజ్రీ చెట్లను రక్షించడానికి బిష్ణోయ్ తెగవారు చేసిన చారిత్రాత్మక త్యాగాన్ని స్మరించుకొంటూ సెప్టెంబర్ 11న జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవంగా జరుపుకుంటున్నారు. ఈ నేపథ్యంలో మన అటవీ వనరుల రక్షణలో తమ ప్రాణాలను అర్పించిన



అటవీ శాఖ సిబ్బందికి హృదయపూర్వకంగా నివాళు లర్పిస్తున్నాను. వారి త్యాగాలు స్మరణీయమైనవి. మన అడవులను, వన్యప్రాణులను భవిష్యత్ తరాలకు సంరక్షించే కీలకమైన కర్తవ్యాన్ని కొనసాగించడానికి వారి ధైర్యం మరియు నిబద్ధత మనందరికీ ఎల్లప్పుడూ ప్రేరణగా ఉపయోగపడుతుందని ఒక ప్రకటనలో పవన్ పేర్కొన్నారు.

# వరద నష్టంపై కేంద్రమంత్రి చౌహాన్ ప్రాథమిక నివేదిక

### కేంద్ర హెూంమంత్రి అమిత్‌షాకి అందజేత

ఢిల్లీ: ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని నష్టంపై కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రాథమిక నివేదికను కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షాకు సమర్పించారు. భారీ వర్షాలు, వరదల కారణంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో తీవ్ర నష్టం వాటిల్లింది. శివరాజ్‌సింగ్ చౌహాన్ రెండు రాష్ట్రాల్లో పర్యటించి వరద నష్టంపై ప్రాథమిక నివేదిక రూపొందించారు.



బుధవారం ఢిల్లీలో అమిత్ షాని కలిసి ఆ నివేదికను అందజేశారు. ఈ మేరకు శివరాజ్‌సింగ్ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. కేంద్ర బృందాలు వరద ప్రాంతాలను పరిశీలించి నివేదిక ఇచ్చిన తరువాత కేంద్రం నుంచి ఆర్థిక సాయం అందుతుందని పేర్కొన్నారు.

# ఎక్సైజ్ శాఖలో సెబ్ రద్దు

## - ఉత్తర్వులు విడుదల

అమరావతి: వైసీపీ హయాంలో ఏర్పాటు చేసిన స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (సెబ్)ను రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. దీనికి కేటాయించిన 4,393 మంది ఎక్సైజ్ సిబ్బందిని తిరిగి మాతృ శాఖలోకి తీసుకురానున్నారు. సెబ్ ఏర్పాటు కాక మునుపు ఎక్సైజ్ శాఖ స్వరూపం ఎలా ఉండేదో అదే తరహా వ్యవస్థను మళ్లీ పునరుద్ధరించనున్నారు.

సెబ్ రద్దుకు మంత్రివర్గం ఇప్పటికే ఆమోదం తెలిపిన నేపథ్యంలో దీనికి సంబంధించిన అధికారిక ఉత్తర్వులను డీజీపీ ద్వారకా తిరుమలరావు విడుదల చేశారు. సెబ్ ఏర్పాటు చేయడానికి ఎక్సైజ్ శాఖలో ఉన్న 6,274 మందిలో 1,881 (30 శాతం) మందిని మాత్రమే ఎక్సైజ్లో ఉంచి.. మిగతా వారందరినీ సెబ్‌కు కేటాయించారు. ఇప్పుడు వారిని మళ్లీ ఎక్సైజ్లోకి తీసుకురానున్నారు. వీరంతా ఎక్సైజ్ కమిషనర్ నియంత్రణ, పర్యవేక్షణలో పనిచేస్తారు. ఐజీ ర్యాంకు కలిగిన ఐపీఎస్ అధికారి నేతృత్వంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం ఏర్పాటుకానుంది.

చైతన్యరథం

# నష్టం జరిగింది.. న్యాయం చేయండి!!

- విపత్తు తీవ్రత దృష్టిలో పెట్టుకుని నష్టాల గణన
- కేంద్ర బృందానికి విన్నవించిన ఆర్‌పి సిసోడియా
- ముఖ్యమంత్రి నేతృత్వంలో యుద్ధప్రాతిపదికన చర్యలు
- సహాయక చర్యలు వివరించిన సిసోడియా..
- శాఖలవారీ నష్టాల వివరాలు అందచేత
- రూ.6,882 కోట్ల నష్టంగా ప్రాథమిక అంచనా
- వరద తీవ్రత అధ్యయనానికి వచ్చిన కేంద్రబృందం
- ఏపీలో రెండు రోజులు క్షేత్రస్థాయి పర్యటన
- విపత్తుల నిర్వహణా సంస్థను సందర్శించిన టీం



అమరావతి (చైతన్య రథం): వరద నష్టం గణనను పూర్తిచేసి బాధితులకు పూర్తిస్థాయిలో న్యాయం జరిగేలా చూడాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పి సిసోడియా కేంద్ర బృందానికి విన్నవించారు. రాష్ట్రంలో వరద నష్టాల అంచనాకు వచ్చిన కేంద్ర నిపుణుల బృందం బుధవారం ఉదయం రాష్ట్ర విపత్తుల నిర్వహణ ప్రాధికార సంస్థను సందర్శించింది. కేంద్ర బృందంలో కేంద్ర హోంశాఖ సంయుక్త కార్యదర్శి అనిల్ సుబ్రమణ్యం, మహారాష్ట్ర వ్యవసాయ శాఖ సంచాలకులు డాక్టర్ ఎఎల్ వఘ్మర్, ఉపరితల రవాణా శాఖ చీఫ్ ఇంజనీర్ రాకేష్ కుమార్, ఆర్థిక శాఖ కన్సల్టెంట్ ఆర్‌బి కౌల్, గ్రామీణాభివృద్ధి శాఖ ఉప కార్యదర్శి ప్రదీప్‌కుమార్, ఇస్రో శాస్త్రవేత్త డాక్టర్ ఎస్వీఎస్వీ శర్మ ఉన్నారు. జలవనరుల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ వెంకటేశ్వరరావు కేంద్ర బృందానికి వరద పరిస్థితిని వివరించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ విపత్తుల నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పి సిసోడియా వరద తీవ్రత, నష్టం వివరాలపై కేంద్ర బృందానికి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు.

తొలిదశ ప్రాథమిక అంచనాలను అనుసరించి రూ.6,882 కోట్లు నష్టం వాటిల్లిందని, ఇది మరింత పెరిగే అవకాశముందని పవర్ పాయింట్ ప్రజంటేషన్‌లో సిసోడియా పేర్కొన్నారు. పునరావాసం కోసం రూ.750 కోట్లు ఖర్చవుతాయన్న అంచనాలు ఉన్నాయని, గరిష్టంగా రహదారులు భవనాల శాఖకు రూ.2165 కోట్లు నష్టం వాటిల్లినట్టు వివరించారు. రూ.1569 కోట్ల నష్టంతో నీటిపారుదల శాఖ, రూ.1160 కోట్లతో పట్టణాభివృద్ధి, పంచాయితీరాజ్ శాఖలు తరువాతి స్థానాల్లో ఉన్నాయన్నారు. పశు సంవర్ధక శాఖకు రూ.12కోట్లు, మత్స్య పరిశ్రమకు రూ.158 కోట్లు, వ్యవసాయ శాఖకు రూ.301 కోట్లు, ఉద్యానవనశాఖకు రూ.40 కోట్లు, ఇంధన రంగానికి రూ.481 కోట్లు, గ్రామీణ నీటి పారుదల విభాగానికి రూ.76 కోట్లు, పంచాయితీ రాజ్ రహదారులకు రూ.168 కోట్లు, అగ్నిమాపక శాఖకు రూ.2 కోట్లు నష్టం వాటిల్లినట్లు సిసోడియా కేంద్ర బృందానికి వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో వరద సహాయ చర్యలను వేగంగా అమలు చేశామని సిసోడియా పేర్కొన్నారు. వరద సహాయక చర్యల్లో ముఖ్యమంత్రి సహా, మంత్రులు, ప్రజా ప్రతినిధులు అధికార యంత్రాంగం అహర్నిశలు పని చేసిందని వివరించారు.

వరద ప్రభావిత ప్రాంత బాధితులకు కోటికిపైగా ఆహార పొట్లాలు, వాటర్ బాటిళ్లు పంపిణీ చేశామని, పెద్ద సంఖ్యలో మెడికల్ క్యాంపులు నిర్వహించి అత్యవసర వైద్య సాయం అందించామన్నారు. వేలాదిమంది ముంపు బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించామని, ఇళ్లలో దెబ్బతిన్న ఎలక్ట్రానిక్ పరికరాలు, వాహనాలు, గృహోపకరణాలను సిబ్బందితో మరమ్మత్తులు చేయిస్తున్నామని సిసోడియా కేంద్ర బృందానికి వివరించారు. సమావేశంలో విద్యుత్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి విజయానంద్, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్, రహదారుల భవనాల శాఖ ముఖ్య కార్యదర్శి కాంతీలాల్ దండే, పశుగణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎంఎం నాయక్, విపత్తుల నిర్వహణ ప్రాధికార సంస్థలో ప్రత్యేక విధులలోవున్న స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ కమిషనర్ శేషగిరిబాబు, వ్యవసాయ శాఖ కమిషనర్ ఢిల్లీరావు, విపత్తుల నిర్వహణ ప్రాధికార సంస్థ నిర్వహాణా సంచాలకులు రోణంకి కూర్మనాథ్, కృష్ణా జిల్లా కలెక్టర్ బాలాజీ తదితరులు ఆయా విభాగాల నష్టాలను వివరించారు. కృష్ణా జిల్లాలో జరిగిన వరద నష్టానికి సంబంధించిన ఛాయా చిత్ర ప్రదర్శనను కేంద్ర బృందం పరిశీలించింది.



# నష్టాలపై లెక్కలు!

## రంగంలోకి దిగిన కేంద్ర బృందం

- క్షేత్రస్థాయిలో నష్టాల అధ్యయనం
- రెండు బృందాలుగా సాగిన పర్యటన
- కృష్ణా, గుంటూరు జిల్లాల పరిశీలన
- వెంటుండి.. పరిస్థితిని వివరించిన అధికారులు



విజయవాడ (చైతన్య రథం): భారీ వర్షాలు, వరదల వల్ల సంభవించిన నష్టం అంచనా వేసేందుకు ఆరుగురు సభ్యులతో కూడిన కేంద్ర బృందం రాష్ట్రంలో పర్యటిస్తోంది. ఈ సందర్భంగా బుధవారం గుంటూరు జిల్లా తాడేపల్లిలోని రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ కార్యాలయంలో ఉన్నతాధికారులతో రెండున్నర గంటలపాటు కేంద్ర హెూంశాఖ సంయుక్త కార్యదర్శి అనిల్ సుబ్రహ్మణ్యం నేతృత్వంలోని ఆరుగురు సభ్యులతో కూడిన బృందం సమావేశమై వివరాలు తీసుకుంది. రాష్ట్ర ఉన్నతాధికారుల నుండి సమగ్ర నివేదిక తీసుకున్న అనంతరం కేంద్ర బృందం రెండు బృందాలుగా విడిపోయి వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించింది. ఒక బృందం గుంటూరు, బాపట్ల జిల్లాల్లో పర్యటిస్తే.. మరో బృందం కృష్ణాజిల్లాలో పర్యటించింది. కేంద్ర బృందం పర్యటన రాష్ట్రంలో రెండురోజుల పాటు సాగనుంది.

తొలిరోజు పర్యటనలో భాగంగా ఒక బృందం వరద ప్రభావిత ప్రాంతాలను, జరిగిన నష్టాన్ని స్వయంగా పరిశీలించింది. బాపట్ల జిల్లా వేమూరు, కొల్లూరు మండలం ఈపురులంక, అరవింద వారధి, పెసర్లంక, నక్కపాయ, పల్లెపాలెంలోని ఓలేరు, రావి అనంతవరం, కనగాలలో వరద పరిస్థితిని పరిశీలించి, బాధితులతో కేంద్ర బృందం మాట్లాడింది. అనంతరం గుంటూరుకు చేరుకుంది.

మరో బృందం కృష్ణా జిల్లా పెనమలూరు మండలంలోని యనమలకుదురులో దెబ్బతిన్న ఆర్ డబ్ల్యుఎస్, సీపీడబ్ల్యుఎస్ స్కీంలను పరిశీలించింది. కంకిపాడు మండలంలోని పెదపులిపాక గ్రామంలో దెబ్బతిన్న గృహాలు, ఉద్యాన పంటలను పరిశీలింది. పెనమలూరు మండలం చోడవరం, కంకిపాడు మండలం మద్దూరు గ్రామాల్లో దెబ్బతిన్న వ్యవసాయ పంటల పరిశీలించి నష్టాన్ని అంచనా వేశారు.. అనంతరం తోట్లవల్లూరు మండలం రొయ్యూరులో దెబ్బతిన్న కంకిపాడు -రొయ్యూరు రహదారి పరిశీలించింది. అనంతరం రోడ్డుమార్గం గుండా పామర్రు మీదుగా గుడివాడ మండలంలోని నందివాడకు చేరుకొని క్షేత్రస్థాయిలో పర్యటించి నీట మునిగిన ప్రాంతాలను పరిశీలించింది.

# ఆసియా పసిఫిక్ మినిస్టీరియల్ కాన్ఫరెన్స్ చైర్మన్‌గా రామ్మోహన్‌నాయుడు



- సింగపూర్ ప్రతిపాదనకు బూటాన్ దేశం మద్దతు
- ఏకగ్రీవంగా ఎన్నుకున్న 40 సభ్య దేశాల ప్రతినిధులు
- పౌర విమానయానాన్ని మరింత చేరువ చేస్తామని వెల్లడి

ఢిల్లీ(చైతన్యరథం): దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న 2వ ఆసియా-పసిఫిక్ మినిస్టీరి యల్ కాన్ఫరెన్స్‌లో బుధవారం సభ్య దేశాల చైర్మన్ ఎన్నిక నిర్వహించారు. ఏపీఎంసీ చైర్మన్ గా కేంద్ర పౌరవిమానయాన మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడును సింగపూర్ దేశం ప్రతిపాదించగా భూటాన్ దేశం మద్దతుతో 40 సభ్య దేశాల ప్రతినిధులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ దేశం తరఫున దక్కిన ఈ గౌరవాన్ని బాధ్యతగా స్వీకరిస్తానని తెలిపారు. విమానయాన రంగాన్ని ప్రజలకు మరిం తగా అందుబాటులోకి తీసుకురావడంతో పాటు సభ్య దేశాల మధ్య రవాణాను సులభతరం చేసేందుకు తనవంతు కృషి చేస్తానని వెల్లడించారు. ఆకాశ మార్గాన్ని ప్రజలకు అందుబా టులోకి తీసుకువచ్చేందుకు సభ్య దేశాలు ఉమ్మడిగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు.

# బాధితులను పట్టించుకోకపోగా ప్రభుత్వంపై విమర్శలా?

- దోషిని పరామర్శించడానికి వచ్చి అవాకులు పేలుతావా?
- ప్రకాశం బ్యారేజ్ విధ్వంసానికి కుట్ర చేసింది మీ నేతలే
- కోమటి రామ్మోహన్, ఉషాద్రిలు పక్కాగా వైసీపీ కార్యకర్తలే
- రోత పత్రికలో తప్పుడు రాతలతో విషప్రచారం చేస్తున్నారు
- నాడు సొంత జిల్లాలో డ్యామ్‌లు కొట్టుకుపోతే పట్టించుకోలేదు
- మృతుల కుటుంబాలకు రూపాయి సాయం విదల్చలేదు
- జగన్‌రెడ్డిపై రవాణా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ధ్వజం

మంగళగిరి(చైతన్యరథం): వరదలు పోటెత్తి ప్రజలు కష్టాల్లో ఉంటే పట్టించుకోని జగన్ రెడ్డి రెండు ఘటనల్లో దోషిగా ఉన్న వ్యక్తిని పరామర్శించడానికి వచ్చి ప్రభుత్వంపై అవాకు లు చవాకులు పేలుతున్నాడంటూ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మండిపడ్డారు. వేల కోట్లు ఆస్తులు ఉన్నా వరద బాధితులకు ఒక్క రూపాయి సాయం చేయకపోగా సూపర్ సిక్స్ పథకాలపై విషం చిమ్మి పోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశంలో జగన్ వ్యాఖ్యలపై ధ్వజమెత్తారు. రెండు నెలల క్రితం నదుల్లో బోట్లలో వచ్చి ఇసుకను తీసుకువెళ్లే వారు వారి సమస్యలపై మంత్రి లోకేష్ వద్దకు వచ్చి అర్జీ ఇస్తే సాక్షిలో తప్పుడు రాతలు రాస్తూ పక్కా వైసీపీ కార్య కర్తలైన కోమటి రామ్మోహన్, ఉషాద్రిలను టీడీపీ కార్యకర్తలుగా చిత్రీకరించే యత్నం చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. 20 లక్షల ఎకరాలకు సాగునీరు, లక్షలాది మంది కి తాగునీరు అందించే ప్రకాశం బ్యారేజ్‌ను ధ్వంసం చేయాలని వైసీపీ నేతలు కుట్ర పన్నా రు. ఈ కుట్రదారుల్లో తలశీల రఘురాం జగన్‌కు ముఖ్య అనుచరుడిగా ఉన్నాడు. నందిగం సురేష్ జీవితం అంతా ఒక క్రైమ్ స్టోరీనే. టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడిలో ముఖ్య పాత్ర వహించిన నేతల్లో ఆయన ఒకరు. వీరి అనుచరులుగా ఉన్న కోమటి రామ్మోహన్, ఉషాద్రిలు పక్కా వైసీపీ నేతలు. ఒకవైపు వరదల్లో ప్రజల కోసం టీడీపీ నేతలు పనిచేస్తుంటే మరోవైపు ఇసుక బోట్లతో ప్రకాశం బ్యారేజ్‌ను కూల్చేసేందుకు వైసీపీ నేతలు కుట్రచేశారు. బ్యారేజ్‌ను కూల్చేసి రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన తేవాలని చూశారు. మూడు కౌంటర్ వెయి ట్ల డ్యామేజ్‌కు ప్రధాన కారణం వైసీపీ నేతలే. పెను ప్రమాదం జరగకుండా రెండురోజుల్లోనే కొత్త కౌంటర్ వెయిట్లు ఏర్పాటు చేసిన ఘన చరిత్ర చంద్రబాబుకే దక్కుతుందన్నారు.





### స్వాతంత్ర్య సమరయోధుడైనట్టు పరామర్శకు రావడం సిగ్గుచేటు

జగన్‌రెడ్డికి అసలు సిగ్గూ శరం లేదు.. రెండురోజులు కూడా ప్రజల కష్టాల గురించి ఆలోచించకుండా లక్షలాది మంది ప్రజలు ఆకలి కేకలితో ఇబ్బందులు పడుతుంటే పట్టిం చుకోకుండా బెంగళూరు వెళ్లి మళ్లీ సిగ్గు లేకుండా వచ్చి నేడు మాట్లాడుతున్నాడు. జగన్ రెడ్డి చేష్టలను ప్రజలందరూ గమనిస్తున్నారు. నందిగం సురేష్ ఏదో స్వాతంత్ర్య సమరయో ధుడైనట్లు నేడు పరామర్శకు రావడం సిగ్గుచేటు. జగన్ సొంత జిల్లాలో అన్నమయ్య ప్రాజెక్ట్, పింఛా ప్రాజెక్టులు కొట్టుకుపోయి వంద మందికి పైగా చనిపోతే ఈరోజుకు జగన్ వాళ్లకు ఒక్క రూపాయి ఇవ్వలేదు.. వారి కష్టాలను పట్టించుకోలేదు. వరదల్లో చంద్రబాబు బాధితు లను ఆదుకున్నారు. అధికారం పోగానే బెంగళూరుకు మకాం మార్చిన జగన్‌రెడ్డి.. కటక టాల్లో ఉన్న వ్యక్తి పరామర్శకు వచ్చి సూపర్ 6 పథకాలపై అబద్ధపు మాటలు మాట్లాడటం సిగ్గుచేటని మండిపడ్డారు. సూపర్ 6లో ఏవైతో చెప్పామో అవి తూచ తప్పకుండా అమలు చేస్తున్నాం. ముఖ్యంగా రూ.4 వేలు పింఛన్ ఇస్తామని చెప్పాం.. చెప్పినట్లే ఇచ్చాం. స్కిల్ సెన్సెస్ నిర్వహిస్తామని చెప్పాం..అదీ చేస్తున్నాం. 100 అన్న క్యాంటీన్లను ప్రారంభించి చెప్పినట్లే ప్రజలకు ఎంతో సుచి శుభ్రమైన భోజనం పెడుతున్నాం. చెప్పినవే కాకుండా చెప్పని పథకాలను కూడా కూటమి ప్రభుత్వం అమలు చేస్తుంటే జగన్ రెడ్డి అవాకులు చవాకులు పేలడం చాలా దారుణం. జగన్ తీరు ఇలాగే కొనసాగితే 11 సీట్లు కాస్త 1కి చేరుతుందని హితవుపలికారు.

### ప్రజలను మోసగించిన చరిత్ర జగన్‌రెడ్డిది

విజయవాడ వరద బాధితుల కోసం అనేక ధార్మిక సంస్థలు, ప్రజలు తమ వంతుగా 10 వేల నుంచి కోట్ల రూపాయలు సాయం చేస్తున్నారు. 25 ఏళ్ల క్రితం జగన్ రెడ్డి ఆస్తి ఎంత? ఇప్పుడు ఆస్తులు ఎంత? సాక్షి పేపర్, సాక్షి టీవీ జగన్‌రెడ్డివి కాదా? భారతిరెడ్డి ఆయన భార్యే కదా? సండూర్ పవర్ ప్రాజెక్ట్ మీది కాదా? ఎందరో బినామీల పేరుతో ఉన్న సంస్థలన్నీ మీవి కావా? ప్రజలపై మమకారం ఉంటే ఒక్క రూపాయి అయినా చెక్కు ఇచ్చారా? అని ప్రశ్నించారు. చంద్రబాబు కుటుంబానికి చెందిన హెరిటేజ్ సంస్థతో పాటు అనేక సంస్థలు కోట్ల రూపాయలు ఇచ్చాయి. గతంలో అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోయి ప్రజలు రోడ్డున పడితే హెరిటేజ్ నుంచి రూ.40 లక్షలు ఇచ్చి నారా భువనేశ్వరి దాతృత్వాన్ని చాటుకున్నారు..అది వాళ్ల గొప్పతనం. ప్రభుత్వం వాలంటీర్లను వేధిస్తుందని, సచివాలయ వ్యవస్థను నిర్వీర్యం చేసిందని, ఉచిత బియ్యం ఇంటికి చేరడం లేదని, ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలను తప్పు పడుతూ జగన్ మాట్లాడటం విడ్డూరంగా ఉందని ధ్వజమెత్తారు. అసలు జగన్ ఏనాడైనా 31వ తేదీ పింఛన్ ఇచ్చాడా? బటన్ నొక్కుడు పేరుతో కరెంట్ లేని బటన్లు నొక్కి డబ్బు వేయకుండా ప్రజలను మోసం చేశాడు. నేడు 31వ తేదీనే ప్రజలకు పింఛన్ అందించిన ఘనత చంద్రబాబుది. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం, అమ రావతిని చంద్రబాబే పూర్తిచేస్తారనే నమ్మకం, విశ్వాసం ప్రజలకు ఉంది. జగన్ రెడ్డి అసంబద్ధమైన మాటలను వినే పరిస్థితిలో రాష్ట్ర ప్రజలు లేరని హితవుపలికారు.

---

## వరద బాధితులకు మేడ్ సేవలు అభినందనీయం

**టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య**



ఇబ్రహీంపట్నం(చైతన్యరథం): వరద బాధితులకు మేడ్ సేవలు అభినంద నీయమని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ప్రశంసించారు. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం మండలం దాములూరు గ్రామం మాదిగపల్లె వరద బాధితులు 250 కుటుంబాలకు మోడల్ అసోసియేషన్ ఆఫ్ దళిత్ ఎంప్లాయీస్ (ఏపీ మేడ్) ఆధ్వర్యంలో బుధవారం 250 కుటుంబాలకు ఒకొక్కరికి రూ.వెయ్యి విలువ చేసే నిత్యావసరాలు అందచేశారు. మేడ్ రాష్ట్ర అధ్యక్షుడు మురికిపూడి దేవపాల్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. వర్ల రామయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. దళిత ఉద్యోగులు "పే బ్యాక్ టుసొసైటీ" అన్న అంబేద్కర్ నినాదం స్ఫూర్తిగా తీసు కుని ఇలాంటి మంచి కార్యక్రమం చేస్తు న్న మేడ్ అసోసి యేషన్‌ను అభినందిం చారు. అదే సమయంలో ప్రభుత్వం కూడా చంద్రబాబు నాయకత్వంలో వరద బాధితులకు పూర్తి అండగా ఉం దని, బాధితులకు అన్ని వసతులు కల్పిం చి సాధారణ స్థితికి తీసుకురావటానికి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. మాదిగపల్లెలో ప్రభుత్వ పాఠశాల లేదు అన్న విషయం తెలిసి అక్కడ నుండే జిల్లా విద్యాధికారితో మాట్లాడి వెంటనే పాఠశాల ప్రారంభించడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. మేడ్ అధ్యక్షుడు మురికిపూడి దేవపాల్ మాట్లాడుతూ పెద్దలు వర్ల రామయ్య సూచన మేరకు ఈ దాములూరుకు వచ్చినట్లు చెప్పారు. ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా పెద్దల సహాయం తో చేస్తామని తెలిపారు. అనంతరం బాధితులకు 10 కిలోల బియ్యం, నూనె, ఎనిమిది రకాల నిత్యావసరాలు వర్ల రామయ్య చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో మేడ్ వ్యవస్థాపకుడు శృగార పాటి శ్యామ్‌సుందర్, ప్రధాన కార్యదర్శి పొన్నూరు శామ్యూల్ జోబ్, ఏపీపీటీడీ రాష్ట్రనాయకులు మొగులూరి అబ్రహాం, పెరకలపూడి రమేష్, రావెల నల్లయ్య, కోడూరి అఖిల్, కొర్రపోలు అనిల్, పల్నాడు రవి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైతుకు తక్షణ సాయానికి డిజిటల్ అప్లికేషన్

- దేశంలోనే తొలిసారి రాష్ట్రంలో పెట్టుబడి రాయితీలో సేవలు
- వ్యవసాయ, ఉద్యాన పంటల నష్టం రూ.381.75 కోట్ల అంచనా
- వరి రైతుకు ముఖ్యమంత్రి రూ.10 వేల ప్రకటనతో అదనపు సాయం
- పంట దిగుబడి సమయంలో బీమాతో అన్నదాతకు మరింత తోడ్పాటు
- నూతన విధానంపై వ్యవసాయాధికారులతో మంత్రి అచ్చెన్న టెలీ కాన్ఫరెన్స్



విజయవాడ(చైతన్యరథం): ప్రకృతి విపత్తులతో పంట నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లింపు ప్రహసనంగా మారుతు న్నాయని, పంట నష్టపరిహారం కింద పెట్టు బడి రాయితీ అందించే విధానంలో డిజిట ల్ అప్లికేషన్ రూపొందించామని వ్యవ సాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో దేశం లోనే తొలిసారి మరెక్కడా లేని విధంగా పెట్టుబడి సాయం పారదర్శకంగా అందిం చేందుకు నూతన డిజిటల్ విధానంలో

యాప్ అందుబాటులోకి తెచ్చామని చెప్పారు. ఇటీవల సంభవించిన వరదలు, భారీ వర్షాలు, కలిగిన నష్టాలు, డిజిటల్ విధానంలో రూపొందించిన వెబ్ అప్లికేషన్ పై వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి బి.రాజశేఖర్, వ్యవసాయ కమిషనర్ ఢిల్లీరావు, ఉద్యానశాఖ కమిషనర్ శ్రీనివాసులు, వ్యవసాయ అధికారులతో బుధవారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. రైతులకు పంట దిగుబడి వచ్చే సమయంలో విపత్తుల కారణంగా జరిగిన నష్టాన్ని అంచనా వేసి బీమా చెల్లిస్తామని, ప్రస్తుతం నష్టపోయిన రైతులకు అందించే ప్రభుత్వ సాయంతో పాటు దిగుబడి సమయంలో ఇచ్చే బీమా రైతులకు తోడ్పాటుగా నిలుస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ కమిషనర్ ఢిల్లీరావు సంభ వించిన పంట నష్టం వివరాల రియల్ టైమ్ నమోదు ప్రక్రియ, యాప్ సేవలను మంత్రికి వివరించారు. ఇప్పుడు రూపొం దించిన యాప్ ద్వారా పారదర్శకంగా డేటా నమోదు జరుగుతుందని, భవిష్యత్తులో ఉపయో గపడే విధంగా పూర్తిస్థాయి సమాచారం ప్రభుత్వం దగ్గర ఉంటుందని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ శాఖ 2.06 లక్షల హెక్టార్లలో, ఉద్యాన శాఖ 19,735 హెక్టార్ల లో పంట నష్టపోయినట్టు ప్రాథమిక అంచనా సిద్ధం చేసినట్టు తెలిపారు. మొత్తం పంటల నష్టం రూ.381.75 కోట్లుగా అంచనా వేసినట్టు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 2.8 లక్షల మంది రైతులు వర్షాలు, వరదల కారణంగా నష్టపోయినట్టు గుర్తించామన్నారు. ప్రభుత్వం రైతులకు పెట్టుబడి రాయితీ కింద రూ.390.12 కోట్ల అంచనా సిద్ధం చేశామని పేర్కొన్నారు. డిజిటల్ విధానంలో యాప్‌లో వివరాల నమోదుతో తక్షణ సాయం అందడంతో పాటు రైతులకు శాస్త్రవేత్తల సూచనలు సకాలంలో అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. రైతులకు విపత్తుల సమయంలో జరిగే నష్టం వెలకట్టలేనిదని, పెట్టుబడి రాయితీ కింద అందించే సాయం ఇవ్వాలన్న సంకల్పంతో సీఎం సూచనలతో యాప్ రూపొందించినట్టు చెప్పారు. క్షేత్రస్థాయిలో రైతులకు వాటిల్లిన నష్టం అధికారులు యాప్‌లో నమోదు చేయడం, అనంతరం ఆయా గ్రామాలలో సామాజిక తనిఖీ నిర్వహించడం ద్వారా పారదర్శకంగా నష్ట పరిహారం చెల్లింపులు జరుగుతాయని వెల్లడిం చారు. సీఎం చంద్రబాబు వరి సాగు చేస్తూ నష్టపోయిన రైతులకు రూ.10 వేలు పరిహారం అందిస్తామన్న నిర్ణయంతో మరికొంత సాయం చేకూరుతుందని చెప్పారు. నష్టపోయిన రైతులందరికీ ప్రభుత్వ సాయం అందించాలని, అందుకు అనుగుణంగా చర్యలు తీసుకో వాలని ఆదేశించారు.

### బీమాతో అదనపు రక్షణ

రైతులకు ప్రకృతి విపత్తుల కారణంగా ప్రభుత్వం ఇచ్చే పెట్టుబడి రాయితీతో పాటు పంట దిగుబడి వచ్చే సమయంలో బీమా కంపెనీలు చెల్లించే బీమా సొమ్ము రైతులకు అదనపు రక్షణగా మారుతుందని, పంటల బీమా పకడ్బందీగా అమలు చేస్తున్నామని తెలిపారు.

## అబద్ధాలతోనే పుట్టి పెరుగుతున్న జగన్‌రెడ్డి

- మంత్రి అనగాని ఆగ్రహం



అమరావతి(చైతన్యరథం): గుంటూరు జైలులో ఉన్న నిందితుడు నందిగం సురేష్ పరామర్శకు వచ్చిన జగన్ రెడ్డి బుధవారం మాట్లాడిన మాటలు విన్న జనం.. ఆ 11 సీట్లు మాత్రం ఎందుకు ఇచ్చామా అని బాధపడే పరిస్థితి కనిపించిందని రాష్ట్ర రెవిన్యూ, రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ శాఖల మంత్రి అనగాని సత్య ప్రసాద్ పేర్కొన్నారు. జగన్ అబద్ధాల్లో పుట్టి, ఫేక్ ప్రచారంతో పెరిగి, అసత్యాలతో రాజకీయ జీవితం సాగిస్తున్న విషయాన్ని జగన్ రెడ్డి ప్రతి రోజూ రుజువు చేసుకుంటున్నాడన్నారు. దేశంలో సీఎంగా చేసిన ఎవరూ కూడా ఇంత నిస్సిగ్గుగా అబద్ధాలు చెప్పలేరు, బురద రాజకీయం చేయలేరని మంత్రి అనగాని అన్నారు.

బుడమేరు ఎక్కడ ఉంది, బుడమేరు డైవర్షన్ కెనాల్ ఎక్కడ ఉంది, రెగ్యులేటర్ ఎక్కడ ఉంది, గండ్లు ఎప్పుడు ఎక్కడ పడ్డాయి, కృష్ణా నదీ ప్రవాహాలు ఎలా వచ్చాయి అనే విషయమై కనీస అవగాహన లేకుండా జగన్ మాట్లాడుతున్నాడని ఎద్దేవా చేశారు. మొన్నంటే తెలియక ఏదోదే అన్నాడు అనుకోవచ్చు... కానీ మళ్లీ అదే రాగం తీశాడు అంటే....జగన్ ఒక అబద్ధాన్ని పట్టుకుని దాన్ని నిజమని నమ్మించే ప్రయత్నం చేస్తున్నాడని స్పష్టమవుతోంది. తెలుగుదేశం పార్టీ కార్యాలయం పై దాడిని కూడా సమర్థించుకునే నీచమైన వ్యక్తి ఒక మాజీ సీఎం అని చెప్పుకోవడానికి కూడా సిగ్గుగా ఉందన్నారు. జనం కష్టాల్లో ఉంటే పట్టించుకోకుండా... జైలుకు వెళ్లి ఒక క్రిమినల్‌ను పరామర్శించే జగన్‌కు తమను ప్రశ్నించే హక్కు లేదన్నారు. పంటలు మునిగి ప్రజలు కష్టాల్లో ఉంటే....పంటలు దగ్ధం చేసిన చరిత్ర ఉన్నవారి పరామర్శకు వెళ్లడం జగన్‌కు మాత్రమే చెల్లిందన్నారు. 6 లక్షల మంది వరదలో చిక్కుకోవడానికి జగన్ చేసిన పాపాలే కారణమని, ముందు దానికి జగన్ ప్రజలను క్షమాపణ కోరాలని మంత్రి అనగాని సత్యప్రసాద్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

## అక్టోబర్ నుంచి నూతన మద్యం విధానం

- తక్కువ ధరకు నాణ్యమైన మద్యం
- ఆరు రాష్ట్రాల మద్యం విధానాలపై అధ్యయనం
- మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడి




విజయవాడ(చైతన్యరథం): గత వైసీపీ ప్రభుత్వం మద్యం విధానాన్ని అస్తవ్యస్తం చేసిందని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు. సొంత ఆదాయం పెంచుకునేలా, ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టేలా గత ప్రభుత్వం మద్యం పాలసీని అమలు చేసిందని మండిపడ్డారు. నాటి మద్యం పాలసీ కారణంగా ప్రజల ఆరోగ్యం నాశనమైందని ఆగ్రహం వ్యక్తంచేశారు. కొత్త మద్యం పాలసీ రూపకల్పనపై బుధవారం కేబినెట్ సబ్ కమిటీ తొలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రులు గొట్టిపాటి రవికుమార్, నాదెండ్ల మనోహర్, కొండపల్లి శ్రీనివాస్, సత్యకుమార్ పాల్గొన్నారు. ఇప్పటికే పలు రాష్ట్రాలు పర్యటించి ఆయా రాష్ట్రాల్లో అమలవుతున్న మద్యం విధానాలపై అధికారులు ఇచ్చిన నివేదికపై మంత్రులు చర్చించారు. అనంతరం మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ మంచి మద్యం పాలసీని త్వరలోనే తీసుకొస్తామని తెలిపారు. అక్టోబర్ 1వ తేదీ నుంచి కొత్త పాలసీని తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు మంత్రి వివరించారు. ఆరు రాష్ట్రాల్లోని మద్యం పాలసీలను అధ్యయనం చేస్తున్నామన్నారు. తక్కువ ధరకు నాణ్యమైన మద్యం అందించేలా పాలసీ రూపొందించనున్నట్లు మంత్రి తెలిపారు. గత ప్రభుత్వ విధానాలు, నాసిరకం మద్యం కారణంగా ఏపీలో గంజాయి వినియోగం పెరిగిందని ఆరోపించారు. సామాన్యుల నుంచి మొదలుకుని.. చంద్రబాబు వరకూ అందర్నీ జైల్లో పెట్టించి జగన్ వేధించారు. చేసిన తప్పుల నుంచి ఆయన తప్పించుకోలేరు. కచ్చితంగా శిక్ష పడుతుంది. వైఎస్ జగన్ చేసిన అరాచకాలను ఎవ్వరూ మరచిపోలేరు. సీఎం చంద్రబాబు 10రోజులపాటు ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్‌లో ఉంటూ వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. ఇప్పుడు మళ్లీ ఉమ్మడి గోదావరి జిల్లాల్లో వరద ప్రాంతాల్లో పర్యటించారు. విపత్కర పరిస్థితుల్లో ఇంతలా కష్టపడుతున్న మాపై జగన్ అసత్యపు ప్రచారం చేస్తున్నారు. జైల్లో ఉన్న నిందితుడిని పరామర్శించేందుకు వైసీపీ అధినేత జగన్ వెళ్లారు తప్ప వరద బాధితుల కష్టాల గురించి ఆయనకు పట్టటం లేదని మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు.

## వరద బాధితులకన్నా జైలులో ఉన్న వ్యక్తి ముఖ్యమా?

- కుటుంబసభ్యుడు చావుబతుకుల్లో ఉంటే వెళ్లలేదేం?
- జీవిత భాగస్వాములా? వ్యాపార భాగస్వాములా?
- ఒకరిది రాత..మరొకరిది కూత..సాక్షిలో దుష్ప్రచారం
- ప్రభుత్వంపై బురద జల్లడమే లక్ష్యంగా పెట్టుకున్నారు
- అందుకే దోషిని పరామర్శించేందుకు వచ్చి అవాకులు
- వరద సహాయక చర్యలు ప్రపంచం మొత్తం చూసింది
- తొమ్మిది రోజుల తర్వాత చంద్రబాబు ఇంటికి వెళ్లారు
- తిరువూరు టీడీపీ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు
- తీర్పుపై అనుమానం ఉంటే రాజీనామా సిద్ధమని సవాల్



మంగళగిరి(చైతన్యరథం): వరదలపై జగన్ బురద రాజకీయం చేయటం సిగ్గుచేటని తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ధ్వజమెత్తారు. బుధవారం మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయంలో విలేకరుల సమావేశంలో జగన్‌రెడ్డి వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు. వరదల్లో సీఎం చంద్రబాబు తొమ్మిది రోజులు రేయింబవళ్లు వారి మధ్యనే ఉంటూ వారిలో భరోసా నింపారు.

ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్‌నే సీఎంవోగా మార్చుకుని వరద సహాయక చర్యలను పర్యవేక్షించారు. ముంపునకు గురైన ప్రాంతాలు తేరుకున్న తరువాత మంగళవారం ఇంటికి చేరుకుంటే జైలులో ఉన్న వైసీపీ నేతను పరామర్శించేందుకు వచ్చి జగన్‌రెడ్డి ప్రభుత్వంపై బురద జల్లడం సిగ్గుమాలిన చర్యగా అభివర్ణించారు.

### సొంత మనిషి ప్రాణాపాయంలో ఉంటే ఎందుకు వెళ్లలేదు?

జగన్‌రెడ్డి పెద్దనాన్న వై.ఎస్.ప్రకాష్‌రెడ్డికి మనవడు అభిషేక్‌రెడ్డి పులివెందులలో వైసీపీ కోసం ఇబ్బందుల్లో ఉన్నప్పుడు వచ్చి ప్రచారం చేశారు. తమ్ముడి వరుసయ్యే ఆయన హైద రాబాద్ న్యూరో ఆసుపత్రిలో ఐదురోజుల నుంచి కోమాలో ఉంటే జగన్‌రెడ్డి దంపతులు ఎందుకు వెళ్లలేదో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు.

విజయవాడ వరద బాధితుల విష యంలో ప్రభుత్వాన్ని విమర్శించే లక్ష్యంతోనే ఇక్కడకు వచ్చావ్. అమరావతి విధ్వంసం, ప్రకాశం బ్యారేజ్ ధ్వంసం కుట్రలో నువ్వు రూపొందించిన ఒక నేర ప్రణాళికను అమలు చేసే నీ భాగస్వామి నందిగం సురేష్ కోసమే బయటకు వచ్చావ్. కుటుంబసభ్యుడు కోమా పరిస్థితుల్లో ఉండి ఐదురోజులుగా బ్రెయిన్ స్ట్రోక్‌తో చావు బతుకుల మధ్య ఉంటే అక్కడకు వెళ్లకుండా ఇక్కడకు రావడంలో అంతర్యమేమిటని ప్రశ్నించారు.

### జీవిత భాగస్వాములా? వ్యాపార భాగస్వాములా?

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత భారతీరెడ్డి రాత.. జగన్‌రెడ్డి కూత అన్న చందంగా నడుస్తుంది. భారతి రాస్తుంది.. జగన్‌రెడ్డి కూస్తాడు. వారి అనుకూల పత్రికలో ప్రకాశం బ్యారేజీ పిల్లర్‌ను ఢీకొట్టిన బోటు యజమాని వక్కలగడ్డ ఉషాద్రి లోకేష్ సన్నిహితుడు అని రాసుకున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ప్రజాదర్బార్ నిర్వహిస్తూ అందరినీ కలుస్తున్నారు. దీనికి ఎవరైనా రావొచ్చు.అందులోభాగంగానే బోట్లయజమాని ఉషాద్రి లోకేష్‌ను కలిసి బోట్ల తాలుకా సమస్య తెలియజేసి వెళ్లారు. ఆ ఫొటోను వాడుకుని విషం చిమ్ముతున్నారని ధ్వజమెత్తారు. కుటుంబసభ్యుల్లో మీ కోసం పనిచేసిన ఒకరు ఆసుపత్రిలో చావు బతుకుల్లో ఉంటే రాజకీయ ప్రయోజనాలే లక్ష్యంగా లేదా డబ్బే లక్ష్యంగా పనిచేస్తారంటే అసలు మీరు జీవిత భాగస్వాములా? వ్యాపార భాగస్వాములా? అర్థం కావట్లేదని మండిపడ్డారు.

### ప్రజా సమస్యలు అసెంబ్లీలో ప్రస్తావించాలి

ప్రజా సమస్యలు అసెంబ్లీలో ప్రస్తావించాలి. అయితే గత అసెంబ్లీ సమావేశాలను దుమ్మా కొట్టిన జగన్‌రెడ్డి ఈ రోజు గుంటూరు జైలు దగ్గర సందర్భంతో పనిలేకుండా సూపర్ 6 పథకాల గురించి మాట్లాడారు. వాటిపై శాసనసభలో మా ప్రభుత్వం శ్వేతపత్రాలు విడుదల చేసింది. చర్చకు అవకాశం కూడా ఇచ్చింది. ఆ రోజు పారిపోయి ఈ రోజు నాలుగు పేపర్లు పట్టుకుని అ పథకం ఇవ్వలేదు.. ఈ పథకం ఇవ్వలేదంటూ మాట్లాడటం సిగ్గుచేటని మం డిపడ్డారు.

### రాజీనామా చేసి ఎన్నికల వెళదామా?

మా ప్రభుత్వం ఏర్పడిన ఈ మూడు నెలల్లోనే నిజంగా నువ్వు అనుకున్నట్లు ప్రజలు ఇచ్చిన తీర్పుపై ఏమైనా అనుమానం ఉంటే తిరువూరు ఎమ్మెల్యేగా ఎన్నికైన నేను రాజీనామా చేస్తా.. పులివెందుల ఎమ్మెల్యేగా ఎన్నికైన నువ్వు రాజీనామా చేయి.. మళ్లీ పోటీ చేద్దామని సవాల్ విసిరారు. ప్రజామద్దతు ఎవరికి ఉందో ప్రజలనే అడుగుదామని హితవుపలికారు. పత్రిక ఉందని, చానల్ ఉందని, 24 గంటలు అబద్ధాలతో పబ్బం గడిపే నాయకులు ఉన్నారని ఇష్టం వచ్చినట్లు రాయటం, మాట్లాడటం జరిగితే చట్ట పరిధిలో ఎవరిని వదిలే ప్రసక్తే లేదని హెచ్చరించారు. అదే సమయంలో జగన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో అన్ని ఆరాచ కాలకు బాధ్యులై ఈరోజు విచారణ ఎదుర్కొంటున్న వారిని మంచి వారిగా చూపించాలను కుంటున్న మీ రాజకీయ నాటకాన్ని ప్రజలందరూ గమనిస్తున్నారు. వరద బాధితుల పరా మర్శకు సమయం కేటాయించని జగన్‌రెడ్డి, చావుబతుకుల్లో ఉన్న కుటుంబసభ్యుడు అభిషే క్‌రెడ్డి వైపు చూడని జగన్‌రెడ్డి నేడు నందిగం సురేష్ కోసం జైలు వరకు వెళ్లారంటే రాబోయే రోజుల్లో వారి ఆలోచనలు, ప్రణాళికలు ఏమిటో తెలుస్తుందని, ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని కోరారు.

# జగన్.. కడుపునిండా కుట్రే!



కుట్రపూరిత రాజకీయం తాడేపల్లి ప్యాలెస్ సొంతం. తాడేపల్లి ప్యాలెస్‌లో ప్రజలకు ఎలా మంచి చేయాలి? పేదలను ఎలా బాగు చేయాలనే అంశాలు కాకుండా ప్రజలను ఎలా మభ్యపెట్టాలి? ప్రజాధనాన్ని ఎలా దోచుకోవాలి? ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రభుత్వాన్ని ఎలా కూలదోయాలి? అన్న కుట్రలు పురుడుపోసుకుంటాయి. జగన్‌రెడ్డి అణువణువూ కుట్రలు, కుతంత్రాలే. 151 సీట్లిచ్చి.. సీఎం పీఠంపై కూర్చోబెట్టిన రాష్ట్ర ప్రజలకు అరకొర పథకాలు అమలుచేసి.. ప్రజాధనం, సహజ వనరులు దోచుకోవడంతో జగన్ తన ఐదేళ్ల పాలన ముగించాడు. రాష్ట్రంలో అభివృద్ధి, ఉద్యోగాల కల్పన, యువతకు భరోసా.. ఇలాంటివేవీ లేకుండా చేశాడు. రాష్ట్రంలో రోడ్ల పరిస్థితి అత్యంత అధ్వానంగా తయారు చేశాడు. ఇలాంటి సందర్భంలో రాష్ట్ర ప్రజలు తాజాగా జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 151 సీట్ల నుండి జగన్మోహన్ రెడ్డిని కేవలం 11 సీట్లకే పరిమితం చేశారు. జగన్ ప్రతిపక్ష నేతగా కూడా పనికిరాడనేలా తీర్పునిచ్చి, చెప్పుదెబ్బ కొట్టారు. ప్రజాతీర్పుతో దిమ్మతిరిగిన జగన్‌రెడ్డి.. ప్రజా ప్రభుత్వంపై కక్ష పెంచుకున్నాడు. చంద్రబాబు సీఎంగా బాధ్యతలు చేపట్టిన నాటినుంచి ప్రభుత్వాన్ని అస్థిరపర్చడానికి, ప్రభుత్వాన్ని అభాసుపాలు చేయడానికి లేనిపోని ఆరోపణలతో విమర్శలు చేస్తూ కడుపు మంటను కక్కుతున్నాడు. తాజాగా విజయవాడ.. చరిత్ర చూడని విపత్తును ఎదుర్కొంటూ 10రోజులుగా జలదిగ్బంధం లో చిక్కుకుని లక్షలాది మంది ఆకలితో అలమటిస్తుంటే, జగన్ కనీసం ప్రజల కష్టాల్లో పాలుపంచుకోలేదు. పైగా ప్రజలకు అండగా నిలబడిన ప్రభుత్వంపై బురదజల్లడమే పనిగా పెట్టుకున్నాడు. ప్రకాశం బ్యారేజీకి గతంలో ఎన్నడూ లేని విధంగా 11.47 లక్షల క్యూసెక్కుల వరద నీరు వస్తే, ఇదే అదనుగా భావించి బ్యారేజీని కూల్చేసి, లక్షలాది ప్రాణాలను పొట్టనపెట్టుకుని, చితమంటల్లో చలి కాచుకోవాలని జగన్‌రెడ్డి భారీ కుట్రకు పాల్పడ్డాడు. తన వ్యక్తిగత సహాయకుడు తలశిల రఘురాం మేనల్లుడు రామ్మోహన్, నందిగం సురేష్ అనుచరుడు ఉషాద్రిలతో ప్రకాశం బ్యారేజీకి 40 టన్నుల బరువున్న 4 బోట్లను వదలాలని ఆదేశించాడు. దీంతో 3 భారీ బోట్లను జాయింట్ చేసి ప్రకాశం బ్యారేజీని కూల్చే కుట్రపూరిత చర్యలకు పాల్పడ్డారు. అదృష్టం బాగుండి ప్రకాశం బ్యారేజీపైవున్న కౌంటర్ వెయిట్లను బోట్లు గుద్దుకోవడంతో లక్షలాది ప్రజల ప్రాణాలు ప్రమాదంలో పడకుండా సరిపోయింది. లేదంటే జరగరాని ప్రమాదం జరిగివుంటే, రాష్ట్రంలో రాష్ట్రపతి పరిపాలన విధించాలనే మరో కుట్రకు జగన్ పాల్పడేవాడు. తనను ప్రతిపక్షానికి కూడా దూరం చేసిన ప్రజలను నాశనం చేయడమే జగన్ లక్ష్యంగా పెట్టుకున్నాడు. మరోవైపు కూటమి ప్రభుత్వాన్ని కూలదోసి రాక్షసానందం పొందేందుకు అనుక్షణం ప్రయత్నిస్తూనే ఉన్నాడు. జగన్మోహన్ రెడ్డికి ఇలాంటి కుట్రలేమీ కొత్త కాదు. తాను ప్రతిపక్షంలో ఉండగా 2014-19 మధ్య కాలంలో ఇలాంటివి అనేక కుట్రపూరిత చర్యలకు పాల్పడ్డాడు. అలాగే తాను అధికారంలో ఉండగా 2019-24 మధ్య కూడా కుట్రపూరిత చర్యలు జగన్ కనుసన్నల్లోనే రాష్ట్రంలో జరిగాయి.

## కుట్రపూరితంగా వివేకా హత్య

మార్చి 15, 2019న మాజీ మంత్రి, వైఎస్ వివేకానందరెడ్డి హత్య జరిగింది. కడప ఎంపీ సీటు విషయంలో అవినాష్ రెడ్డి, వైఎస్ వివేకానందరెడ్డికి మధ్య వివాదం ఉంది. వివేకానందరెడ్డిని అడ్డు తొలగించుకునే ప్రయత్నంలోనే హత్య చేయించి దానికి సంబంధించిన సాక్ష్యాధారాలను అవినాష్ రెడ్డి ధ్వంసం చేయించారు. హత్య జరిగిన తర్వాత సాక్షి ఛానల్‌లో గుండె పోటు అని ప్రసారం చేయించి గంటల వ్యవధిలోనే.. టీడీపీ నేతలు హత్య చేశారన్నారు. తర్వాత నారా సుర రక్తచరిత్ర అంటూ పుస్తకాలేశారు. తర్వాత వివేకా అల్లుడు హత్య చేశాడన్నారు. తర్వాత అక్రమ సంబంధం కారణంగానే హత్య అన్నారు. ఆ తర్వాత ఆస్తి తగాదాలతో హత్య అన్నారు. తర్వాత లైంగిక వేధింపుల వలనే హత్య జరిగిందని కోర్టుకు చెప్పారు. తర్వాత సునీల్‌కుమార్ తల్లిని లైంగికంగా వేధించాడని కట్టు కథలు చెప్పారు. చివరికి కన్న కూతురు మీద కూడా నింద వేసి జగన బుద్ధి చూపించుకున్నాడు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సీబీఐ విచారణ డిమాండ్ చేసిన జగన్‌రెడ్డి, అధికారంలోకి రాగానే సీబీఐ విచారణ అవసరం లేదని ఎందుకు పిటిషన్ విత్ డ్రా చేసుకున్నారు? సీబీఐ విచారణ చేసి సుప్రీంకోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌లో అవినాష్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి, గజ్జల ఉమాశంకర్ రెడ్డి, ఎర్ర గంగిరెడ్డి పేర్లు స్పష్టంగా హత్యతో సంబంధం ఉన్నాయని చెబితే.. ముఖ్యమంత్రి హోదాలో ఉండి కూడా వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. టీడీపీపై ప్రజల్లో విద్వేషాన్ని నింపాలని, చంద్రబాబు చేతులకు రక్తపు మరకలు అంటించి తాను సీఎం కావాలనే దురుద్దేశంతోనే జగన్మోహన్‌రెడ్డి వివేకా హత్యకు పథక రచన చేశారని సీబీఐ చెప్పకనే చెప్పింది.

## అధికార దాహంతో కుట్రపూరితంగా కోడికత్తి డ్రామా

2018 అక్టోబరు 25న జనుపల్లి శ్రీనివాసరావు అనే వ్యక్తి జగన్ రెడ్డిపై దాడి చేసిన సంగతి తెలిసిందే. జగన్ ఆ సమయంలో ఇది చిన్నగాయమేనంటూ ప్రాథమిక చికిత్స కోసం హైదరాబాదు వెళ్లి అక్కడ ఆస్పత్రిలో చేరారు. కేసును వైసీపీ రాజకీయంగా ఉపయోగించుకుంది. టీడీపీ నాయకులే జగన్‌ను హత్య చేయడానికి శ్రీనివాసరావును పావుగా వాడుకున్నారని ప్రచారం చేశారు. కోడికత్తితో జగన్‌కు గాయమైతే.. కనీసం చొక్కా కూడా చిరగలేదు. ఈ ఘటన దర్యాప్తులో ఎవరూ దాడిని ప్రత్యక్షంగా చూడలేదని ఎన్ఐఏ కోర్టు సేకరించిన సాక్ష్యాలలో బయటపడింది. అసలు ఈ దాడిలో రక్తంతో కూడిన తెల్ల చొక్కా తప్పా ఆధారాలు ఏమీ లేవు. సీసీ కెమేరాలు లేనిచోట ఇలాంటి ఘటన జరగడం కుట్రపూరితం కాదా? ఐదేళ్ళ అమాయకుడైన శ్రీనుని జైల్లో మగ్గబెట్టి తల్లిదండ్రులను కష్టాలు పాల్జేశాడు. నిజంగా కోడికత్తితో దాడి జరిగివుంటే జగన్ అధికారంలోకి వచ్చాక పూర్తిస్థాయిలో దర్యాప్తు జరిపి ఉండాల్సింది. కోడికత్తి ఉదంతానికి కర్త, కర్మ, క్రియ బొత్స సత్యనారాయణ మేనల్లుడే. కోడికత్తి కేసులో విచారణకు హాజరైతే వాస్తవాలు వెల్లడవుతాయనే అప్పటి సీఎం జగన్ ఎన్ఐఏ కోర్టుకు కూడా హాజరుకాలేదు.

## తునిలో రత్నాచల్ రైలు దగ్ధం

2016లో కులాల మధ్య విభేదాలు సృష్టించి.. ఆ నింద టీడీపీపై నెట్టేందుకు నాటి జగన్‌రెడ్డి భారీ కుట్రకు తెరలేపాడు. దీనిలో భాగంగా కాపు ఉద్యమ నాయకుడు ముద్రగడ పద్మనాభం, దాడిశెట్టి రాజాల పిలుపు మేరకు కాపులను బీసీల్లో చేర్చాలన్న నినాదంతో 2016 జనవరి 31న తునిలో నిర్వహించిన బహిరంగ సభలో వేలాదిమంది కాపులు పాల్గొన్నారు. సభ అనంతరం అక్కడ అల్లర్లు చెలరేగాయి. విధ్వంసకాండ నెలకొంది. విశాఖవైపు వెళ్తున్న రత్నాచల్ ఎక్స్‌ప్రెస్‌పై వైసీపీ దుండగులు దాడి చేశారు. పక్కా ప్రణాళిక ప్రకారం పెట్రోల్ తీసుకొచ్చి తగలబెట్టారు. రైల్వే స్టేషన్‌లో నిలిచిఉన్న రత్నాచల్ రైలు పలు బోగీలు దగ్గమయ్యాయి. చివరకి సాక్ష్యాలు లేవని పోలీసులు సరైన విచారణ చేపట్టలేదని కేసును కొట్టివేసింది. ఈ హింసాత్మక ఘటనలో దాడి చేసిన వారందరూ వైసీపీ నాయకులే.

## అమరావతిలో చెరకు తోటలు దగ్ధం

కట్టుబట్టలతో రోడ్డునపడ్డ ఏపీని స్వర్ణాంధ్రగా మార్చేందుకు 2014-19 మధ్య కాలంలో చంద్రబాబు రోజుకు 18గంటలు పనిచేస్తూ అనేక అభివృద్ధి కార్యక్రమాలు, రాజధాని నిర్మాణం పనులు చేస్తూ ప్రజల గుండెల్లో చిరస్థానం ఏర్పరుచుకున్నారు. దీన్ని జీర్ణించుకోలేక జగన్‌రెడ్డి అధికారదాహంతో చంద్రబాబు, టీడీపీ ప్రభుత్వంపై విషం చిమ్మేందుకు నందిగం సురేష్‌ను అడ్డుపెట్టి కుల రాజకీయానికి తెరలేపాడు. నందిగం సురేష్, కొంతమంది వైసీపీ కార్యకర్తలతో అర్ధరాత్రి పూట రైతులను భయభ్రాంతులకు గురిచేసేలా చెరుకుతోటలను దగ్ధం చేయించాడు. రైతులను, రాష్ట్ర ప్రజలను, బడుగు, బలహీన వర్గాలను టీడీపీకి దూరం చేయాలనే కుట్రపూరిత రాజకీయానికి జగన్ పాల్పడ్డాడు.

## కోనసీమ అల్లర్లు

ప్రశాంతంగా ఉండే కోనసీమ జిల్లాలో కులచిచ్చు పెట్టేందుకు జగనే కుట్రపన్నాడు. కోనసీమ జిల్లాకు అంబేద్కర్ పేరు పెట్టి, దాన్ని వివాదంగా మలిచి, కులాల మధ్య కుంపటి రాజేసేందుకు విఫలయత్నం చేశాడు. కోనసీమ జిల్లా పేరును డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాగా పేరు మారుస్తూ ఇచ్చిన ప్రాథమిక నోటిఫికేషన్‌పై మొదలైన ఆందోళన తీవ్రరూపం దాల్చింది. పోలీసు ఆంక్షలను ఉల్లంఘించి వందల మంది రోడ్లపైకి వచ్చి నిరసనలు చేశారు. కోనసీమ జిల్లాకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరును పెట్టడం ఇష్టం లేక, కుల చిచ్చును రేపేందుకు వైసీపీ మంత్రి పినిపే విశ్వరూప్ ఇంటిని వైసీపీ కార్యకర్తలే తగులబెట్టి వాటిని టీడీపీకి అంటగట్టాలని కుట్ర చేశారు. ఈ కుట్ర విశ్వరూప్ కుమారుడు తన ఇంటిని తగులబెట్టిన వైసీపీ కార్యకర్తతో మాట్లాడిన ఫోన్ కాల్ సంభాషణ బయటకు రావడంతో వైసీపీ నేతలు నోరు మూసుకున్నారు.

## టీడీపీపై బురద జల్లేందుకు పెన్షనర్ల ప్రాణాలతో చెలగాటం

జగన్ రాజకీయ లబ్ధి కోసం ప్రజల ప్రాణాలు తీయడానికి కూడా వెనకాడలేదు. ఎలక్షన్ కోడ్ సమయంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా పెన్షన్ల పంపిణీకి చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘం ఆదేశిస్తే, జగన్ మాత్రం డబ్బులు బ్యాంకులో జమ చేసి ప్రజల్ని అవస్థలు పెట్టాడు. పింఛన్ల కోసం సచివాలయాల వద్ద బారులుతీరేలా చేసి 33మంది ప్రాణాలను బలిగొన్నాడు. వయసుతో సంబంధం లేకుండా ముసలి వాళ్లని కూడా ఎండలో బ్యాంకుల చుట్టూ తిరిగేలా చేసి నరకయాతనకు గురి చేశాడు. పైగా బ్యాంకు ఖాతాల్లో వేశాం వెళ్లి తీసుకోండి అని సచివాలయ ఉద్యోగులను ఇళ్లకు పంపి చెప్పించారు. ఆ సమయంలో పింఛన్లు ఇచ్చే అవకాశం ఉన్నా కూడా దానిని రాజకీయ కుట్రలకు వాడుకున్నారు.

## పరిటాల హత్యలోనూ జగన్ అనుచరులే

పరిటాల రవి హత్య కేసులో ప్రధాన నిందితుల జాబితాలో జగన్మోహన్ రెడ్డి ముఖ్య అనుచరులు ఉన్నారు. టీడీపీకి వెన్నుముకలా ఉండే పరిటాల రవిని అంతమొందించి, తమ రాజకీయ ఉనికిని నిలబెట్టుకునేందుకు వైఎస్ కుటుంబం హత్యా రాజకీయాలకు తెరలేపింది. పరిటాల రవిని చంపి, టీడీపీ నేతలను బెదిరింపులకు గురిచేసి అధికారం చేజిక్కించుకోవాలని వైఎస్ కుటుంబం ప్రయత్నించింది. ఆ ప్రయత్నంలోనే రాయలసీమ ముద్దుబిడ్డ పరిటాల రవిని కిరాతకంగా హత్యచేసి పొట్టనపెట్టుకున్నారు. ఈ హత్య కేసులో జగన్మోహన్ రెడ్డి ముఖ్య అనుచరుడైన ఎర్ర గంగిరెడ్డి కూడా ఉన్నాడు. వివేకా హత్య కేసులోనూ ఎర్ర గంగిరెడ్డి నిందితుడు. జగన్ అధికారం కోసం తన అనుచరులతో హత్యలు చేయించేందుకు ఎంతటి కుట్రలకైనా పాల్పడతాడు అనడానికి ఇదొక ఉదాహరణ.

## గులకరాయి డ్రామా

కుట్రలతో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి 2024లోనూ అధికారంలోకి రావడానికి అవే కుట్రలను నమ్ముకున్నాడు. 2019 ఎన్నికలకు ముందు కోడికత్తి, బాబాయ్ హత్య కేసు డ్రామాలను రక్తి కట్టించి, ప్రజలను నమ్మించిన జగన్.. మరోసారి రాష్ట్ర ప్రజలను నమ్మించేందుకు విఫలయత్నం చేశాడు. అదే గులకరాయి డ్రామా. విజయవాడలో ఎన్నికల ప్రచార సమయంలో జగన్ తన పార్టీ కార్యకర్తలతో గులకరాయితో దాడి చేయించుకుని, పెద్ద కట్టు కట్టుకుని... బాబోయ్ నన్ను టీడీపీ చంపేయాలని ప్రయత్నం చేసిందంటూ అసత్యాలతో రాష్ట్రమంతటా పర్యటించాడు. కానీ జగన్మోహన్ రెడ్డి కుట్రలను అర్థం చేసుకున్న ప్రజలు జగన్ డ్రామాలను పట్టించుకోలేదు. చివరకు జగన్మోహన్ రెడ్డి గులకరాయి కంటే పెద్ద దెబ్బలను ప్రజలే ఓటు అనే ఆయుధంతో కొట్టి చూపించారు.

కత్తితో జీవించే వాడు కత్తితోనే మరణిస్తాడు, దేనితో జీవించే వాడు దానికే బలవుతాడు అనే నానుడికి జగన్మోహన్‌రెడ్డి నిలువెత్తు నిదర్శనం. కుట్రలను నమ్ముకున్న జగన్మోహన్ రెడ్డి చివరకు తన కుట్రలకే బలయ్యాడు అనడంలో సందేహం లేదు. ప్రజాస్వామ్యంలో ప్రజలను అపహాస్యం చేసేలా, ప్రజలను మోసం చేసేలా, ప్రజల దృష్టిని తప్పుడు దారి వైపు మళ్లించి, తాను ఒక్కడే ఉత్తమ పురుషుడు అనిపించుకోవడం కోసం గత పదేళ్లలో జగన్మోహన్ రెడ్డి చేసిన కుట్రల పాపాలు 2024 ఎన్నికల సమయానికి పండాయి. శిశుపాలుడి పాపాలు ఎలా పెరిగి అంతమయ్యాడో... జగన్ పాపాలు కూడా అలాగే నానాటికి పెరిగి తన నాశనాన్ని తానే తెచ్చుకున్నాడు. కుట్రలు, కుతంత్రాలతో ప్రజలను ఎంతో కాలం మోసం చేయలేమనే ఒక బలమైన సందేశాన్ని ప్రజలు 2024 ఎన్నికల్లో స్పష్టంగా నిరూపించారు. న్యాయ నిర్ణేతలు, ప్రజా ప్రభుత్వ నిర్ణేతలు ఓటర్లే. జగన్మోహన్ రెడ్డి ఓటర్లను మోసం చేయాలని చూసి చివరకు తానే ప్రతిపక్ష హోదాకు కూడా నోచుకోకుండా మోసపోయాడు. ఇప్పటికైనా జగన్ తన కుట్రలకు తెరదించి, ప్రజాస్వామ్యయుత రాజకీయం చేయాలి. కుట్రలతో ప్రభుత్వాన్ని కుప్పకూల్చాలని చూస్తే ప్రజలు తననే రాజకీయాల్లో లేకుండా ఇంటికే పరిమితం చేసి, కనుమరుగయ్యేలా చేస్తారని గుర్తు పెట్టుకోవాలి. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే వారికి జగన్మోహన్ రెడ్డికి పట్టిన గతే పడుతుందని గుర్తుంచుకోవాలి.

- సిరి కొడాలి

# జగన్ నిర్వాకం వల్లే బుడమేరు వరద

- మాజీ సీఎం వ్యాఖ్యలకు మంత్రి నారాయణ కౌంటర్
- పాలన అంటే తెలియని జగన్
- పాపాన్ని కప్పిపుచ్చుకునేందుకే చంద్రబాబుపై విషప్రచారం
- ప్రజలకు ఇబ్బంది లేకుండా ఆపరేషన్ బుడమేరు

విజయవాడ(చైతన్యరథం): బుడమేరు వరదలకు గత ఐదేళ్ల జగన్ అసమర్థ పాలనే కారణమని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. విజయవాడలో ఎంపీ కేశినేని శివనాథ్ కార్యాలయంలో బుధవారం మీడియాతో నారాయణ మాట్లాడుతూ తన పాపాలను కప్పిపుచ్చుకునేందుకు జగన్ రెడ్డి అబద్ధాలతో విష ప్రచారం చేస్తున్నాడన్నారు. బుడమేరు ఆధునీకరణకు 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వం అనుమతి ఇచ్చిన పనులు గత జగన్ ప్రభుత్వం పూర్తి చేసి ఉంటే విజయవాడకు వరద వచ్చేది కాదు. జగన్ అసమర్థ పాలన వల్ల ఇంత భారీ నష్టం జరిగింది. అసలు పాలన అంటే తెలియని వ్యక్తి జగన్. మూడు నెలల్లో చంద్రబాబు ఎన్ని సమీక్షలు చేశారు.. ఎన్ని గంటలు చేశారు.. జగన్ ఐదేళ్లలో అధికారులతో ఒక్క సమీక్ష కూడా చేయలేదు. ప్రజాప్రతినిధుల నుంచి అభిప్రాయాలు తీసుకోలేదు. పాలనను గాలికొదిలేశారు కాబట్టి... జనం 11 సీట్లు కట్టబెట్టారు. ప్రజా సమస్యలు తెలుసుకోకుండా, ప్రజల్లోకి వెళ్ళకుండా తాడేపల్లి ప్యాలెస్‌లో కూర్చుని పాలన చేశాడు. జగన్‌కు ఇప్పుడు 11 వచ్చాయి.. వచ్చే ఎన్నికల్లో ఒక్క సీటుకూడా రాదని మంత్రి నారాయణ అన్నారు.



**ఆ అర్హత జగన్‌కు లేదు**

7 లక్షల మంది ప్రజలు వరద వల్ల ఇబ్బంది పడితే జగన్ ఎన్నిసార్లు ప్రజల వద్దకు వెళ్ళాడు? చంద్రబాబు పాలన గురించి మాట్లాడే అర్హత జగన్ కు లేదు. జైల్లో ఉన్న నిందితుడు నందిగం సురేష్‌ను పరామర్శించేందుకు వెళ్లి గంటలతరబడి ఉన్నాడు...కానీ ప్రజల్లోకి రాలేదు. ఎవరో తిట్టారని పార్టీ ఆఫీసు మీద దాడి చేయమని చెప్పడం దారుణం. ఎవరైనా చట్ట ప్రకారం ముందుకెళ్లాలి. రాష్ట్రంలో అరాచకాలను ప్రోత్సహించింది జగన్ రెడ్డే. సీఎం చంద్రబాబు 10 రోజులు మంత్రులు, అధికారులను పరుగులు పెట్టించి పని చేయించారు. జగన్ సమయంలో విజయవాడలో వరద వస్తే సాధారణ స్థితికి రావడానికి కనీసం 100



రోజులు పట్టేది. వరద బాధితులంతా చంద్రబాబుకు ధన్యవాదాలు చెబుతున్నారు

**ముంపు ప్రాంతాల్లో పర్యటన**

విజయవాడలోని విద్యాధరపురం, జక్కంపూడి, కుందావారి ఖండ్రికలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, ఆయన కుమార్తె సింధూర బుధవారం పర్యటించారు. అధికారులతో కలిసి జక్కంపూడి, వైఎస్సార్ కాలనీతో పాటు బుడమేరు ప్రవహించే మార్గాన్ని పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో వరద తగ్గిన చోట పారిశుద్ధ్యం పరిస్థితిని సాధారణ స్థితికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. బుడమేరు ప్రవాహానికి అడ్డుగా ఉన్న ఆటంకాలను అధిగమించడంపై అధికారులకు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ 10 రోజులపాటు సీఎంతో పాటు మంత్రులు,అధికారులు కష్టపడి పనిచేసి వరద ప్రాంతాలను సాధారణ స్థితికి తీసుకువచ్చారన్నారు. కొన్ని చోట్ల మినహా దాదాపు అన్ని ప్రాంతాల్లో వరద తగ్గిపోయింది. మున్సిపల్, పంచాయతీ రాజ్ శాఖల



సమన్వయంతో పారిశుద్ధ్యం మెరుగుపరుస్తాం. 10 వేల మంది పారిశుద్ధ్య కార్మికులు విధుల్లో ఉన్నారు. బుడమేరు ఉండాల్సిన విస్తీర్ణం కంటే చాలావరకూ కుచించుకుపోయింది. ఆపరేషన్ బుడమేరు ద్వారా ప్రజలకు ఇబ్బంది లేకుండా యాక్షన్‌ప్లాన్ రూపొందిస్తామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు.

# ఆ బోట్లు వైసీపీ వాళ్లవే!



- ఇసుక తరలించి కృష్ణానదిని కొల్లగొట్టిన బోట్లు అవే
- ఆ బోట్లతోనే ప్రకాశం బ్యారేజి విధ్వంసానికి కుట్ర
- ప్రజల ప్రాణాలు తీసి కూటమి ప్రభుత్వంపై బురద జల్లే పథకం
- బోట్ల యజమానులు రామ్మోహన్, ఉషాద్రి.. నందిగం సురేష్, తలశిల అనుచరులే
- సిగ్గులేకుండా నిందితుడి పరామర్శకు వచ్చి జగన్ అసత్యపు ఆరోపణలు
- జగన్‌కు చేతనైంది బురద రాజకీయాలే
- ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్ కుమార్, గల్లా మాధవి ధ్వజం



అమరావతి (చైతన్యరథం): ఇసుకను అక్రమంగా తరలించి కృష్ణానదిని కొల్లగొట్టిన బోట్లు వైసీపీ వాళ్లవేనని, ఆ బోట్లతోనే ప్రకాశం బ్యారేజ్ విధ్వంసానికి కుట్రపన్నారని తాడికొండ, గుంటూరు వెస్ట్ ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్ కుమార్, గల్లా మాధవి స్పష్టం చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం మీడియాతో ఎమ్మెల్యేలు మాట్లాడుతూ ప్రజల ప్రాణాలు తీసి కూటమి ప్రభుత్వంపై బురద చల్లేందుకు యత్నించారని, భగవంతుడి దయతో పెను ప్రమాదం తప్పిందన్నారు. లేదంటే విపత్తు భయంకరంగా ఉండేదని, ప్రాణ, ఆస్తి నష్టం అంచనా వేయడం కూడా సాధ్యపడేది కాదన్నారు.

**వైసీపీ నేతల పథకం ప్రకారమే..**

కుట్ర పూరితంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని అస్థిర పరచాలని వైసీపీ నేతలు పథకం వేశారని ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ అన్నారు. బోట్ల యజమానులెవరో తేలాలి. ఆ బోట్లకు ఉన్నది వైసీపీ రంగులే. ఆ మూడు బోట్ల ఖరీదు కోటిన్నర దాక ఉంటుంది. అంత పెద్ద మొత్తంలో డబ్బులు పెట్టగలిగే స్తోమత ఎవరికి ఉంటుంది వైసీపీ నేతలకు తప్ప. రూ. 50 లక్షలు ఖరీదు చేసే ఒక్కో బోటు కొట్టుకు పోయినా పోలీసులకు ఎవరూ ఎందుకు ఫిర్యాదు చేయలేదు? ఆ బోటు నిర్వాహకులకు ఎవరు అనుమతులిచ్చారు? ఆ బోట్లను అడ్డం పెట్టుకునే మాజీ ఎంపీ నందిగం సురేష్, ఆయన అనుచరులు కృష్ణా నదిని కొల్లగొట్టారు. బోట్ల ఘటనలో నిందితుడైన కోమటి రామ్మోహన్..వైసీపీ ఎమ్మెల్సీ తలశిల రఘురామ్‌కు మేనల్లుడు, మరో వ్యక్తి ఉషాద్రి. ఇతను నందిగం సురేష్ అనుచరుడు. కృష్ణా నదిలో అక్రమంగా ఇసుకను తరలించింది వీరే. ప్రకాశం బ్యారేజీ గేట్లకు బోట్లు ఢీకొన్న సంఘటనను తెలుగుదేశం పార్టీకి ఆపాదించే ముందు ఆ బోట్లకు వైసీపీ రంగెందుకు ఉందో ఆలోచించాలని శ్రావణ్ కుమార్ అన్నారు.

**జగన్‌కు నందిగం బినామీ?**

గుంటూరు జిల్లా వైపు ఉండే ఆ బోట్లు కృష్ణా జిల్లా వైపు ఎందుకు వచ్చాయి? వరదలొస్తున్నాయని బోటు యజమానులందరూ తమ తమ బోట్లను కట్టేసుకొంటే ఈ మూడు బోట్లు ఎందుకు కట్టేయలేదు. ఇందులో కుట్ర లేకుంటే ఈ బోట్లకు లంగరు వేసి జాగ్రత్త చేసుకోవాలికదా? బ్యారేజ్ ను ధ్వంసం చేసి ప్రభుత్వానికి చెడ్డపేరు తేవాలన్న దురుద్దేశం కాకుంటే..అంత వరద ఉధృతి ఉన్నా మూడు బోట్లను నైలాన్ తాడుతో కట్టడం వెనుక ఉన్న ఆంతర్యం ఏంటి? జగన్ కు అధికార దాహం ఇంకా పోలేదు. ఎలాగైనా చంద్రబాబును దింపి మళ్లీ సీఎం కావాలన్న కుట్రలో భాగమే బోట్లు ప్రకాశం బ్యారేజ్‌ని ఢీకొనడానికి కారణంగా చెప్ప వచ్చు. గతంలో కూడా రాజధానిగా అమరావతి వద్దంటూ నందిగం సురేష్ ఉద్యమం నడిపాడు. అక్రమ ఇసుక వ్యాపారం, కృష్ణా నదిని కొల్లగొట్టడంలో నందిగం సురేష్ దిట్ట. మట్టి, ఇసుక, కంకర, రాజధానిలో ఉన్న సామగ్రిని సురేష్ దోచేశారు. నేరస్థులకు మద్దతుగా జగన్ వ్యవహరిస్తున్నాడు. చంద్రబాబు పర్యటన సమయంలో రాళ్లు చెప్పులు వేసిన ఘటనలో నందిగం సురేష్ పాత్ర ఉన్న విషయం అందరికీ తెలిసిందే. చంద్రబాబు ఇంటిపై, తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడి విషయంలో నందిగం సురేష్ పాత్ర కీలకం. దోపిడీలు, అరాచకాలు జగన్, నందిగం సురేష్ అనుచరులకు వెన్నతో పెట్టిన విద్య. అసలు నందిగం సురేష్.. జగన్ కు బినామీనేమో అనే అనుమానం కలుగుతోందని శ్రావణ్ కుమార్ అన్నారు.

**జైలుకెళ్లి పరామర్శించాల్సిన అవసరం ఏమిటి?**

ఒక నిందితుడు జైల్లో ఉంటే జగన్ ములాఖత్‌కు వెళ్లి పరామర్శించాల్సిన అవసరమేంటి? లక్షలాదిమంది ప్రజలు ఆపదలో ఉండి అల్లాడుతుంటే వారిని పరామర్శించడానికి రాని మనసు నందిగం సురేష్‌ను పరామర్శించేందుకు జగన్‌కు ఎలా వచ్చింది? వివేకా హత్య కేసులో గొడ్డలివేటు కుట్రదారులు కూడా జగన్ సన్నిహితులే. వైసీపీ నేతలే కుట్ర చేసి చంపారని సీబీఐ స్పష్టం చేసింది. ఈ పాపంమంతా జగన్ సన్నిహితులదే అని లోకం మొత్తం కోడై కూస్తోంది. బాబాయి హత్యతో సంబంధం లేదని మాట్లాడినట్లే ఈ బోటు దుర్ఘటనతో కూడా తమకు సంబంధం లేదని జగన్ మాట్లాడుతున్నారు. ప్రజలు మిమ్మల్ని 11 సీట్లకే పరిమితం చేసినా మీ బుద్ధి మారలేదు. దేవుడున్నాడు చూసుకుంటాడని ప్రెస్‌మీట్ లో జగన్ మాట్లాడినట్లు.. మీకు దేవుడు 11 సీట్లు ఇచ్చాడని ఒప్పుకొని సరిపెట్టుకోవాలి. అంతేకానీ ఇలాంటి దుర్మార్గమైన కుట్రలకు తెరతీయకూడదని శ్రావణ్ కుమార్ హితవు పలికారు.

**ఒక నిందితుడికి మరో నిందితుడి ఆసరా**

వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి జైల్లో ఉన్న నందిగం సురేష్ ను పరామర్శించడానికి గుంటూరు వెళ్లటం సిగ్గుచేటని ఎమ్మెల్యే గల్లా మాధవి అన్నారు. దుర్మార్గమైన పనులు చేసి అంతా దైవుడిపై నెట్టడం దారుణం. జగన్ కు దేవుడిపట్ల భయం, భక్తి ఉంటే ఇంతలా రాష్ట్రాన్ని దిగజార్చరు. నందిగం సురేష్ పూర్తిగా నేర చరిత్ర కలిగిన వ్యక్తి. అక్రమ సంపాదనలో నిపుణుడు. అలాంటి వ్యక్తిని నేడు జగన్ పనిగట్టుకొని పరామర్శించడానికి వెళ్లటం దేనికి సంకేతం. ఈ విషయం రాష్ట్ర ప్రజలు కూడా గమనించాలి. చంద్రబాబు అమరావతి పర్యటనకు వచ్చినప్పుడు ఆయనపై హత్యా ప్రయత్నం చేశారు. మూడు రాజధానుల విషయాన్ని బీజేపీ నాయకులు వ్యతిరేకిస్తే వారి పట్ల విషం చిమ్మారు. వారిపై జగన్ అనుచర వర్గం దాడి చేశారు. బుడమేరు పొంగి ప్రజలందరూ భయాందోళనలో ఉంటే ప్రకాశం బ్యారేజీని పడగొట్టాలని బోట్లని వదిలారు. పెద్ద ఎత్తున ప్రాణ నష్టం కలిగించి ఆ నెపం కూటమి ప్రభుత్వానికి ఆపాదించాలని కుట్ర పన్నారు. నేర చరిత్ర కలిగిన నందిగం సురేష్ లాంటి వైసీపీ నేతలు టీడీపీ కార్యాలయాన్ని కూడా ధ్వంసం చేయాలని చూశారు. టీడీపీ కార్యాలయంపై దాడి ఘటనలో ప్రధాన నిందితుడిగా ఉన్న నందిగం సురేష్‌ను పరామర్శించడం ఒక నిందితుడికి మరో నిందితుడు ఆసరాగా, బాసటగా ఉన్నానని చెప్పటమేనని అర్థం చేసుకోవాల్సి వస్తోంది. జగన్మోహన్ రెడ్డిది కుట్రపూరిత మనస్తత్వం. ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం తప్ప బాధ్యతాయుతంగా, ప్రజల పట్ల ప్రేమగా ఎక్కడా ఎప్పుడూ వ్యవహరించలేదు. కేవలం చంద్రబాబు వల్లే ఇంతటి విపత్తు వచ్చిందని అర్థంలేని ఆరోపణలు చేసి వెళ్లాడు తప్ప వరద బాధితులకు జగన్ రెడ్డి రూపాయి సాయం చేయలేదు. భగవంతుడి ఆశీస్సుల వల్ల అసమర్థ, అవివేకి అయిన రాజకీయ నాయకుడికి ప్రజలు బుద్ధి చెప్పారు. జగన్ కు ఇప్పటికైనా కనువిప్పు కలగాలి. కష్టంలో ఉన్నవారికి అండగా నిలవాలని గల్లా మాధవి హితవు పలికారు.

## నేరస్థుడి పరామర్శకు జైలుకెళ్లిన జగన్‌కు..

# వరద బాధితులు కనిపించడం లేదా





- బాధితుల్ని పట్టించుకోని వైసీపీ నాయకులు
- బాధ్యతకు మించి ప్రభుత్వం ఆదుకుంది
- విపత్తుల్లోనూ దిగజారుడు విమర్శలు సిగ్గుచేటు
- జగన్‌పై విరుచుకుపడిన మంత్రి సత్యకుమార్ యాదవ్
- నేటినుండి 16 వార్డుల్లో స్పెషలిస్టు డాక్టర్ల వైద్య శిబిరాలు

విజయవాడ (చైతన్యరథం): జైలులో ఉన్న నేరస్థుడిని చూడ్డానికి వెళ్లిన జగన్మోహన్ రెడ్డికి వరద బాధితులు కనిపించడంలేదా అని వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ విరుచుకుపడ్డారు. హైదరాబాద్‌లోని క్షత్రియ ఎంటర్ ప్రెన్యూర్స్ ఫెడరేషన్ సౌజన్యంతో విజయవాడ క్షత్రియ సేవా సంఘం, యువజన సంఘం ఆధ్వర్యంలో అయోధ్యనగర్ క్షత్రియ భవన్‌లో బుధవారం నాడు వరద బాధితులకు 500 నిత్యావసర సరకుల కిట్లను విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావుతో కలిసి మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విపత్తులు సంభవించినప్పుడు సామాజిక బాధ్యతను మరచి విమర్శలు చేయడం జగన్ కే చెల్లిందన్నారు. వరద బాధితుల పరామర్శకు చుట్టపు చూపునకు వచ్చినట్టు అలా వచ్చి ఇలా వెళ్లిపోయిన జగన్ చిత్తశుద్ధితో పనిచేసిన ప్రభుత్వంపై బురద జల్లడం సిగ్గుచేటన్నారు. ప్రజలు గుణపాఠం చెప్పినా ఇంకా జగన్ కు బుద్ధిరాలేదన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో బాధ్యతకు మించి, మంత్రులు, ఐఏఎస్ అధికారులు, ఎమ్మెల్యేలతో పాటు ప్రభుత్వ యంత్రాంగమంతా వరద బాధితులకు అండగా నిలిచిందన్నారు. వార్డుకో మంత్రిని, సీనియర్ ఐఏఎస్ అధికారుల్ని నియమించి ప్రభుత్వ యంత్రాంగాన్ని చంద్రబాబు పరుగులు పెట్టించారని, చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో వరద బాధితులకు ప్రభుత్వం అండగా నిలిచి భరోసా ఇచ్చిందన్నారు. ఉత్తరాంధ్ర నుంచి పార్వతీపురం ఎమ్మెల్యే విజయచంద్ర స్వయంగా ఇబ్రహీంపట్నం వరద బాధితులకు అదుకునేందుకు వచ్చారంటే ముఖ్యమంత్రి చంద్రబాబు ఏ విధంగా దిశానిర్దేశం చేస్తున్నారో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదన్నారు. కేంద్రం, రాష్ట్రంలో ఒకే ప్రభుత్వం అధికారంలో ఉంటే ఎంత సమర్థవంతంగా పనిచేయగలుగుతారో విజయవాడ వరద విపత్తు నిర్వహణే నిదర్శనమన్నారు. వరద బాధితులకు సేవలందించేందుకు కేంద్ర ప్రభుత్వం 700 మంది సైనికుల్ని విజయవాడకు పంపించిందన్నారు. బుడమేరు వరదకు శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. భవిష్యత్తులో ఇలాంటి వరదలు సంభవించకుండా పటిష్టమైన చర్యల్ని చేపడుతుందన్నారు. క్షత్రియ సేవా సంఘం బాధితులకు నిత్యావసర సరుకుల్ని అందజేయడం వారి సేవా భావానికి నిదర్శనమని, వీరిని స్ఫూర్తిగా తీసుకుని మిగతా సంస్థలు, యాజమాన్యాలు బాధితుల్ని అదుకునేందుకు ముందుకు రావాలన్నారు. విజయవాడకు మనమేమిచ్చాం అనే విధంగా అందరూ వరద బాధితుల్ని ఆదుకుని ఆదర్శంగా నిలవాలన్నారు. వరదలు సంభవించిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో ఇంటింటికీ దాదాపు 2 లక్షల అత్యవసర మందుల కిట్లను వైద్య ఆరోగ్య శాఖ పంపిణీ చేసిందన్నారు. వరద బాధిత ప్రాంతాల్లో 200 మెడికల్ క్యాంపుల్ని నిర్వహించామని, 450 మంది సీహెచ్వోలు ఇంటింటికీ వెళ్లి సర్వే చేస్తున్నారని మంత్రి తెలిపారు. మెడికల్ క్యాంపులు, 104 మొబైల్ మెడికల్ వాహనాల్లోనూ అన్ని మందులూ అందుబాటులో ఉంచామన్నారు. వరద బాధిత ప్రాంతాల్లో దోమల లార్వాలు వృద్ధి చెందకుండా ఉండేందుకు 900 మంది వైద్య సిబ్బంది యాంటీ లార్వా ఆపరేషన్ లో నిమగ్నమయ్యారని మంత్రి పేర్కొన్నారు. 5 ప్రైవేట్ మెడకల్ కాలేజీలు, రెండు ప్రభుత్వ మెడకల్ కాలేజీలకు చెందిన స్పెషలిష్టు డాక్టర్లు తీవ్రంగా దెబ్బతిన్న 16 వార్డుల్లో గురువారం నుంచి వైద్య శిబిరాలు నిర్వహించి వైద్య సేవలు అందిస్తారన్నారు. బాధిత కుటుంబాల తలుపు తట్టి మరీ వైద్య ఆరోగ్య శాఖ సేవలందిస్తోందని, చరిత్రలో ఎన్నడూ ఈ రకంగా ఆదుకున్న దాఖలాలు లేవన్నారు.

ఎమ్మెల్యే బొండా ఉమా మాట్లాడుతూ గత ఐదేళ్ల పాటు ఇరిగేషన్ శాఖ నిర్లక్ష్యంగా వ్యవహరించినందునే ఈ పరిస్థితి దాపురించిందన్నారు. ప్రభుత్వం సమర్థవంతంగా వరద బాధితుల్ని ఆదుకుందన్నారు. క్షత్రియ సేవా సంఘం వైస్ ప్రెసిడెంట్ పెనుమత్స అప్పలరాజు మాట్లాడుతూ ఆదివారం నాడు సింగ్ నగర్‌లో బాధితులకు మరో 500 నిత్యావసర సరకుల కిట్లను, 2 వేల దుప్పట్లను అందజేస్తామన్నారు. పార్వతీపురం ఎమ్మెల్యే విజయచంద్ర, క్షత్రియ ఎంటర్ ప్రెన్యూర్స్ ఫెడరేషన్ (హైదరాబాద్) ప్రతినిధి వేగేశ్న వెంకటేశ్వర రాజు, క్షత్రియ సేవా సంఘం ప్రెసిడెంట్ సాగి నరసింహరాజు, జనరల్ సెక్రటరీ ఉద్దరాజు విజయరామరాజు, క్షత్రియ యువజన సంఘం ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఏలేరు ఉధృతిపై డిప్యూటీ సీఎం పవన్ సమీక్ష



కాకినాడ(చైతన్యరథం): ఏలేరు వరద ఉధృతిపై కాకినాడ జిల్లా కలెక్టర్‌తో బుధవారం ఉదయం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఫోన్ ద్వారా చర్చించారు. ఎగువన కురిసిన భారీ వర్షాల మూలంగా ఏలేరు, తాండవ రిజర్వాయర్లకు ఇన్ ఫ్లో ఎక్కువగా ఉండటంతో జిల్లా వ్యాప్తంగా 62 వేల ఎకరాలు ముంపునకు గురయ్యాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. గండ్లు పడటం, రహదారులపైకి నీటి ప్రవాహం చేరటం వల్ల పిఠాపురం, పెద్దాపురం నియోజకవర్గాల్లో పిఠాపురం- రాపర్తి, పెద్దాపురం - గుడివాడ, సామర్లకోట - పిఠాపురం మార్గాల్లో రాకపోకలు స్తంభించాయని వివరించారు. గొల్లప్రోలు దగ్గర జాతీయ రహదారిపై ప్రవాహం ఎక్కువగా ఉన్నందున వాహనాలను దారి మళ్లించినట్లు తెలిపారు. వరద పీడిత ప్రాంతాల్లో సహాయక చర్యలకు అవసరమైన పడవలు, సహాయక బృందాలు పూర్తి స్థాయిలో పని చేస్తున్నాయని వివరించారు. ఏలేరుకి వరద ఉధృతి క్రమంగా తగ్గుముఖం పడుతోందని కలెక్టర్ వివరించారు. బుధవారం ఉదయం 8 గం కి 12,567 క్యూసెక్కులకు వరద ప్రవాహం తగ్గిందని తెలిపారు. జలాశయం పూర్తి సామర్థ్యం 24.11 టి.ఎం.సి.లు కాగా ప్రస్తుతం 22.16 టి.ఎం.సి. ఉందని వివరించారు. నాలుగు గేట్లు ఎత్తినట్లు చెప్పారు. దీనిపై పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ ఎన్.డి.ఆర్.ఎఫ్., ఎస్.డి.ఆర్.ఎఫ్. దళాలతోపాటు ఆర్మీ బృందాల సేవలను కూడా వినియోగించుకొని ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టాలన్నారు. అదే విధంగా నివాస సముదాయాలను వరద చుట్టుముట్టిన చోట్ల అక్కడి ప్రజలకు తగిన ఆహారం, నీరు, పాలు అందించాలని స్పష్టం చేశారు. ఏలేరు వరదతో పంటలు కోల్పోయిన రైతులతో ఎప్పటికప్పుడు అధికార యంత్రాంగం మాట్లాడుతూ ధైర్యం చెప్పాలన్నారు.

## ఉప ముఖ్యమంత్రి చొరవతో

# ఏడు నెలల సమస్య పరిష్కారం

- రూ.30 కోట్లు వేతన బకాయిలు విడుదల
- శ్రీ సత్యసాయి నీటి సరఫరా స్కీంలో 536 మంది కార్మికుల ఆనందం



అమరావతి(చైతన్యరథం): శ్రీసత్యసాయి నీటి సరఫరా ప్రాజెక్టు బోర్డు కార్మికుల ఏడు నెలల వేతనాల సమస్య ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో పరిష్కారమయింది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో శ్రీ సత్యసాయి నీటి సరఫరా ప్రాజెక్టు బోర్డు ద్వారా గ్రామీణ ప్రాంతాలకు తాగునీరు అందించే పథకం సాగుతోంది. ఇందులో పని చేసే 536 మంది కార్మికులకు 7 నెలలుగా జీతాలు అందటం లేదు. ఈ సమస్య రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి రాగానే పరిష్కారం లభించింది. రెండు రోజులుగా సమ్మె చేస్తున్న కార్మికుల ఏడు నెలల జీతాలు బకాయిలు చెల్లింపుపై ఆర్థిక శాఖ అధికారులతో పవన్ కళ్యాణ్ మాట్లాడారు. బకాయిలకి సంబంధించి రూ.30 కోట్లు బడ్జెట్ రిలీజ్ ఇవ్వాలని స్పష్టం చేశారు. ఈ మేరకు ఆర్థిక శాఖ కార్యదర్శి ఉత్తర్వులు ఇచ్చారు. ఇందుకు అనుగుణంగా పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి జీవో విడుదల చేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లాకు సంబంధించి 1341 గ్రామాల్లో, సుమారు 20 లక్షల జనాభాకు ఈ స్కీం ద్వారా తాగు నీరు అందుతోంది. ఈ స్కీం నిర్వహణకు ఉమ్మడి అనంతపురం జిల్లాలో పనిచేసే 536 మంది కార్మికులకు ఈ సంవత్సరం ఫిబ్రవరి నెల నుంచి వేతనాలు నిలిచిపోయాయి. రూ.30 కోట్ల మేర పెండింగ్ వేతనాలు ఆగిపోయాయి. ఈ సమస్య పవన్ కళ్యాణ్ దృష్టికి రాగానే గ్రామీణ తాగునీటి సరఫరా శాఖ అధికారులను ఆరా తీసి, ఆర్థికశాఖ అధికారులతో మాట్లాడారు.

కార్మికుల వేతన బకాయిల సమస్యపై సత్వరమే స్పందించిన ఆర్థిక, పంచాయతీరాజ్, ఆర్.డబ్ల్యూ.ఎస్. అధికారులకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అభినందనలు తెలిపారు. ప్రభుత్వ విభాగాలు సానుకూల దృక్పథంతో పని చేసేలా దిశానిర్దేశం చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు తెలిపారు.



# వరద ప్రాంతాల్లో పరిటాల, ఆలపాటి పర్యటన

తెనాలి (చైతన్యరథం): గుంటూరు జిల్లా కొల్లిపర మండలం, అన్నవరపులంకలో వరద ముంపు ప్రాంతాల్లో బుధవారం మాజీ మంత్రులు పరిటాల సునీత, ఆలపాటి రాజా పర్యటించారు. జడ్పీ చైర్మన్ ఆధ్వర్యంలో వరద బాధితులకు వంటపాత్రలు, దుప్పట్లు, దోమతెరలు పంపిణీ చేశారు. అనంతరం వరదకు దెబ్బతిన్న అరటి, పసుపు, బొప్పాయి, కంద పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవలి రదల్లో గతంలో ఎన్నడూ లేని విధంగా లంక గ్రామాల ప్రజలు సర్వం కోల్పోయారన్నారు. సీఎం చంద్రబాబు ముందుచూపుతో అందరినీ సురక్షిత ప్రాంతాలకి తరలించడంతో ప్రాణనష్టం తప్పిందన్నారు. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అధికారులు వచ్చినపుడు పంటలు, ఆస్తి నష్టాన్ని నమోదు చేయించుకోవాలని సూచించారు. అనంతరం ఈపూరులంక లో నీటమునిగిన పంటపొలాలను పరిటాల సునీత , ఆలపాటి రాజా పరిశీలించారు. రైతులను అడిగి పంట నష్టం వివరాలు తెలుసుకున్నారు. ఈ ప్రాంతాన్ని చూస్తుంటే ఒక రైతుగా చాలా బాధేస్తుందని పరిటాల సునీత అన్నారు.



# ఒకరికొకరు ధైర్యం చెప్పుకున్న ఇద్దరు నేరస్థులు

- నందిగంకు జగన్ పరామర్శపై మంత్రి నిమ్మల వ్యంగ్యం
- జగన్ పాపాలే విజయవాడకు శాపంగా మారాయని ధ్వజం
- బుడమేరు వరదలపై పదేపదే అబద్ధాలు వల్లెవేస్తున్నారు
- ఆధునీకరణ పనులు రద్దు చేసిన జగన్‌కు బుడమేరుపై మాట్లాడే అర్హత లేదు

విజయవాడ (చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో అరెస్టయి, గుంటూరు జైల్లో ఉన్న మాజీ ఎంపీ నందిగం సురేష్‌ను జగన్ కలవడం పట్ల నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తీవ్రంగా స్పందించారు. ఒక నేరస్థుడిని మరో నేరస్థుడు కలిశారని, వారు ఒకరికొకరు ధైర్యం చెప్పుకున్నారని నిమ్మల వ్యంగ్యాస్త్రాలు సంధించారు. విజయవాడలో బుధవారం మీడియాతో మాట్లాడుతూ ఈ రాష్ట్రం కష్టాల గురించి కానీ, ప్రజల ఇబ్బందుల గురించి కానీ కనీస సమయం కేటాయించేందుకు ఆ నేరస్థులకు తీరికలేదని విమర్శించారు. జైల్లో ఉన్న ముద్దాయిని కలిసేందుకు వెళ్లడమే కాకుండా, జైలు బయటికి వచ్చి బుడమేరు ముంపుపై గతంలో చెప్పిన అబద్ధాలనే మరోసారి జగన్ వల్లెవేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఒక్క ఛాన్స్ అని ప్రజలను ఏమార్చి, ఐదేళ్ల పాటు రాష్ట్ర సంపదను దోచుకున్న తీరును జనం మర్చిపోలేదన్నారు. మళ్లీ ఇప్పుడు అదే తరహాలో అసత్యాలు చెబుతూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నాడని మండిపడ్డారు. విజయవాడను ముంచేసిన బుడమేరు పాపం జగన్ మోహన్ రెడ్డిది కాదా అని సూటిగా ప్రశ్నించారు. బుడమేరుకు సంబంధించి వెలగలేరు హెడ్ రెగ్యులేటర్ నుంచి కృష్ణా నదికి 11 కిలోమీటర్ల వరకు డైవర్షన్ చానల్ ఉంది. ఇలాంటి అకస్మిక వరదలు వస్తాయన్న ఆలోచనతో... 5 వేల క్యూసెక్కుల సామర్థ్యం ఉన్న ఆ డైవర్షన్ చానల్‌ను 37,500 క్యూసెక్కుల నీటి సామర్థ్యానికి విస్తరించడానికి, లైనింగ్ చేయడానికి 2014లో చంద్రబాబు టెండర్లు పిలిచారు. రూ.464 కోట్ల వ్యయంతో పనులు చేపట్టాలని నిర్ణయించారు. పనులు చేయడానికి రూ.206 కోట్లకు జీవో ఇచ్చి, పనులు కేటాయించారు. 2019లో అధికారంలోకి వచ్చాక బుడమేరు డైవర్షన్ చానల్‌కు సంబంధించి ఒక్క రూపాయి పని కూడా జగన్ చేయలేదు. ఐదేళ్ల పాలనలో ఒక్క తట్ట మట్టి కూడా వేయలేదు. పైపెచ్చు బుడమేరులో మిగిలిన పనులను రద్దు చేశారు. బుడమేరు డైవర్షన్ చానల్ పనులను చంద్రబాబు 80 శాతం చేశారు. ఆ మిగిలిన పనులను జగన్ ఐదేళ్ల పాలనలో పూర్తి చేసి ఉంటే, ముఖ్యంగా ఆ లైనింగ్ పూర్తయ్యుంటే బుడమేరుకు గండ్లు పడి ఉండేవి కాదు. విజయవాడ నగరం ముంపునకు గురయ్యేది కాదు. విజయవాడను చేతగానితనంతో ముంచేసిన ముమ్మాటికీ జగన్‌దే. అది విస్మరించి బుడమేరు గురించి అబద్ధాలు చెబుతున్నారు. జగన్ చేసిన పాపం ప్రజలకు శాపంగా మారింది. ఆధునికీకరణ పనులను రద్దు చేసిన జగన్‌కు బుడమేరు గురించి మాట్లాడే అర్హత లేదు. 13.08లక్షల ఎకరాల ఆయకట్టుకు ప్రకాశం బ్యారేజీ నీరందిస్తోంది. అలాంటి బ్యారేజీపై కూడా జగన్ కుట్ర పన్నారు. బోట్లు కొట్టుకుపోతాయని తెలిసి కూడా యజమానులు లంగరు వేయలేదు. కుట్ర లేకపోతే బోట్లకు లంగరు ఎందుకు వేయలేదు? ఒకదానికొకటి లింక్ చేసి మూడు బోట్లకు లంగరు



వేయకుండా నైలాన్ తాడుతో కట్టి వదిలేశారు. మూడు బోట్ల బరువు 120 టన్నులు ఉంటుంది. ఆ మూడు బోట్లు ఢీకొని 17 టన్నుల బరువు ఉన్న కౌంటర్ వెయిట్ రెండు ముక్కలైంది. అదే పడవలు బ్యారేజీ పిల్లర్‌ను ఢీకొని ఉంటే కృష్ణా, గుంటూరు జిల్లాల పరిస్థితి ఏమిటని మంత్రి నిమ్మల రామానాయుడు ఆందోళన వ్యక్తం చేశారు.

# అక్కరకొచ్చిన సీఎం చంద్రబాబు అనుభవం

- ప్రజలను ఎలా ఆదుకోవాలో ఆయనకు బాగా తెలుసు
- మంత్రి టీజీ భరత్ ప్రశంసలు
- వరద బాధితులకు 8 వేల నిత్యావసర కిట్లు పంపిణీ

విజయవాడ (చైతన్యరథం): విపత్తుల వల్ల ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు ఎలా ఆదుకోవాలో తెలిసిన అనుభవజ్ఞుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి టీజీ భరత్ అన్నారు. విజయవాడలోని ఊర్మిళా నగర్‌లో వరద బాధితులకు మంత్రి భరత్ ఆధ్వర్యంలో బుధవారం నిత్యావసర సరుకుల కిట్లను పంపిణీ చేశారు. మంత్రి భరత్ నేతృత్వంలో కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇంచార్జీలందరూ కలిసి 8వేల నిత్యావసర కిట్లను విజయవాడకు తీసుకొచ్చారు. ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇంచార్జీలు, నాయకులతో కలిసి వరద బాదితులకు నిత్యవసర సరుకుల కిట్లను మంత్రి అందజేశారు. వరద బాధితుల వద్దకు మంత్రి భరత్ వెళ్లి మాట్లాడి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం తరుపున అన్నివిధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. అనంతరం భరత్ మాట్లాడుతూ పార్టీ ఆదేశాల మేరకు కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇంచార్జీలందరూ కలిసి 80 లక్షలు విలువచేసే 8 వేల కిట్లను తయారుచేయించామన్నారు. ప్రతి కిట్‌లో 5 కేజీల బియ్యం, కిలో కందిపప్పు, కిలో ఉప్మా రవ్వ, కిలో గోధుమపిండి, కిలో నూనె, సర్ఫ్ ప్యాకెట్, సబ్బు, జీలకర్ర, ఆవాలు, చింతపండు ఉంటాయని తెలిపారు. విజయవాడలో వరదలు రావడం ఎంతో బాధాకరమని మంత్రి భరత్ ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో ప్రజలను ఎలా రక్షించాలో సీఎం చంద్ర బాబుకు బాగా తెలుసన్నారు. ఆయనకున్న అనుభవం వల్ల వరదల నుండి ప్రజల ను త్వరగా బయటకు తీసుకొచ్చామన్నారు. వరదల సమయంలో కింది స్థాయి అధికారులు పనిచేస్తే చాలని ఆలోచించకుండా తానే స్వయంగా రంగంలోకి దిగి పరిస్థితులను పర్యవేక్షించిన గొప్ప నాయకుడు చంద్రబాబు అన్నారు. వరదల నుండి ప్రజలను రక్షించేందుకు చంద్రబాబు నాయుడు సైనికుడిలా పనిచేశారన్నారు. ప్రజల కోసం నిద్రాహారాలు పక్కనపెట్టి పనిచేసిన చంద్రబాబు నాయుడు లాంటి ముఖ్యమంత్రి దేశంలోనే ఎక్కడా లేరన్నారు. కరోనా సమయంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండి ఉంటే వేలాది మంది ప్రాణాలు పోయేవి కావన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండటం ఏపీ ప్రజలు చేసుకున్న అదృష్టమన్నారు. ప్రజలందరి ఆశీస్సులు ఆయనపై ఉండాలన్నారు. వైసీపీ నేతలు వరద బాధితులకు చేసిన సహాయం ఏమీ లేదన్నారు. ప్రభుత్వాన్ని విమర్శించడమే వారి పని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు బీవీ జయనాగేశ్వరరెడ్డి, కేఈ శ్యాంబాబు, బొగ్గుల దస్తగిరి, ఎమ్మెల్సీ బీటీ నాయుడు, కర్నూలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి, వీరభద్ర గౌడ్, నాగేశ్వర్ యాదవ్, తుగ్గలి నాగేంద్ర, కార్పొరేటర్ పరమేష్, కర్నూలు జిల్లా నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.





# లంక గ్రామాల్లోని ఇళ్ల నష్టం ప్రభుత్వం దృష్టికి

### - ఎమ్మెల్సీ అశోక్ బాబు, ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ హామీ

- ఎన్నారై టీడీపీ ఆధ్వర్యంలో బొబ్బర్లంక వరద బాధితులకు సహాయం అందజేత
- రూ.12లక్షలతో 2,100 మంది వరద బాధితులకు సహాయం

మోపిదేవి (చైతన్యరథం): వరద ముంపునకు గురైన పట్టణ ప్రాంత గృహాలకు ప్రభుత్వం ప్రకటించిన ఆర్థిక సహాయాన్ని లంక, ద్వీప గ్రామాల్లోని వరద బాధితులకు కూడా వర్తింపచేయాలని ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు ప్రతిపాదించారు. బుధవారం కృష్ణాజిల్లా మోపిదేవి మండలం బొబ్బర్లంకలో తెలుగుదేశం పార్టీ ఎన్ఆర్ఐ విభాగం ఆధ్వర్యంలో 300 వరద బాధిత కుటుంబాలకు ఎమ్మెల్సీ అశోక్‌బాబు, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ చేతుల మీదుగా దుప్పట్లు, చీరలు, లుంగీలు, టవల్స్ సహాయంగా అందించారు. ఈ సందర్భంగా అశోక్ బాబు మాట్లాడుతూ ఈ వరదలకు పట్టణాల్లో కేవలం గృహాలకు మాత్రమే నష్టం జరిగిందని, కానీ నది పరివాహక లంకలు, ద్వీప గ్రామాల్లో వరద బాధితులు ఇంటిలోని సామాన్లన్నీ కోల్పోవడంతో పాటు, పంటలు, జీవనాధారమైన గేదెలు, మేకలు, కోళ్ళు సర్వం కోల్పోయి కట్టుబట్టలతో నిలిచారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అర్బన్ ప్రాంత గృహాలకు ప్రకటించిన నష్టపరిహారం లంక, దీప గ్రామాలకు కూడా అందించాల్సిన ఆవశ్యకతను ఎమ్మెల్యే బుద్ధప్రసాద్‌తో కలిసి తాము సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు. ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ సూచన మేరకు లంక, ద్వీప గ్రామాల్లోని వరద బాధితులకు వంట పాత్రలు కూడా సమకూర్చే ప్రయత్నం చేస్తామన్నారు. వరద బాధితులను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం ఉదారంగా స్పందిస్తోందని, ప్రజలకు గరిష్ట సహాయాన్ని అందించేందుకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని తెలిపారు. కృష్ణానది వరదలకు కృష్ణా, గుంటూరు జిల్లాలో జరిగిన నష్టాన్ని బుద్ధప్రసాద్ తమ దృష్టికి తీసుకు రావడంతో ఆయన సూచన మేరకు ఎన్నారై టీడీపీ ఆధ్వర్యంలో రూ.12లక్షలతో 2,100 కుటుంబాల వరద బాధితులకు సహాయం చేస్తున్నట్లు తెలిపారు.

అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ ప్రకృతి విపత్తులు వచ్చిన ప్రతిసారి తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా ఎన్ఆర్ఐ టీడీపీ, ఎన్టీఆర్ ట్రస్ట్ అందిస్తున్న విస్తృత సహాయ కార్యక్రమాలు బాధితులకు అండగా నిలుస్తున్నాయన్నారు. విపత్తు నిర్వహణలో దేశంలోనే సమర్థవంతమైన నాయకునిగా పేరు తెచ్చుకున్న చంద్రబాబు ఆనాడు విశాఖలో హుద్ హుద్ తుఫాను సహాయక చర్యలు సమర్ధవంతంగా అందించారని, ఒడిశాలో విపత్తు వచ్చినప్పుడు అక్కడి ప్రభుత్వం నిస్సహాయస్థితిలో ఉంటే ఆనాడు కూడా చంద్రబాబు ఆ ప్రభుత్వానికి సహాయం అందించారని గుర్తు చేశారు. ఈ వరదల్లో చంద్రబాబు విజయవాడలో మకాం చేసి స్వీయ పర్యవేక్షణతో చేసిన సహాయక చర్యలు వరద బాధితులకు తక్షణ సహాయాన్ని అందించాయన్నారు. ఆయన కృషిని గమనించి అధికారులు ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించారన్నారు. పునరావాస, సహాయక చర్యలతో పాటు, శిబిరాల్లో భోజన వసతులలో కూడా అధికారులు ఈసారి మంచి పేరు తెచ్చుకున్నారన్నారు.

వరద విపత్తు పొంచి వస్తుంటే కరకట్టను కాపాడుకునేందుకు నియోజకవర్గంలోని కరకట్ట ప్రాంత గ్రామాల ప్రజలు స్పందించిన తీరు, శ్రమించిన తీరు ఎంతో స్ఫూర్తిదాయకంగా నిలిచిందన్నారు. దీనికి తోడు ప్రభుత్వం కూడా పునరావాస కేంద్రాలకు నిధులు ముందుగానే మంజూరు చేయడంతో అధికారులు సహాయక చర్యలు వేగవంతంగా చేశారన్నారు. పంట నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం జరిగేలా త్వరలో సమగ్ర నివేదిక తయారుచేసి ప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకుంటుందన్నారు. ఈసారి ప్రకాశం బ్యారేజ్ సామర్థ్యానికి మించి వరదలు వచ్చినా తట్టుకొని నిలబడేలా కరకట్టలను బలోపేతం చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిర్దిష్ట ప్రణాళికతో ముందుకు సాగుతున్నారని తెలిపారు. వైసీపీ పరిపాలనలో ఐదేళ్లపాటు నిర్లక్ష్యానికి గురైన డ్రైనేజీ సమస్యలను సీఎం చంద్రబాబు దృష్టి తీసుకువెళ్లి నిధులు మంజూరు చేయించి వేసవిలో పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామన్నారు. ఈ వరదల్లో నష్టపోయిన ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలని సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కృతనిశ్చయంతో కృషి చేస్తున్నారని బుద్ధప్రసాద్ తెలిపారు.

టీడీపీ ఎన్నారై విభాగం ప్రతినిధి బుచ్చి రామ్‌ప్రసాద్ మాట్లాడుతూ వరద ముంపు ప్రాంతాలు పరిశీలించి ఎంతో ఆవేదనకు గురై ఈ సహాయ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. టీడీపీ ఎన్నారై విభాగం ప్రతినిధులు లీలావతి, వేమూరి రవి, బుచ్చి రామప్రసాద్, వినుకొండ శివశక్తి ఫౌండేషన్, ఎమ్మెల్సీ పరుచూరి అశోక్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్, జడ్పీటీసీ మెదబలిమి మల్లికార్జునరావు, తహసీల్దార్ మేడపాటి శ్రీవిద్య, టీడీపీ మోపిదేవి మండల అధ్యక్షులు నడకుదుటి జనార్దనరావు, బొబ్బర్లంక, కొక్కిలిగడ్డ సర్పంచులు దొప్పలపూడి గంగాభవాని, దిడ్ల జానకి రాంబాబు, ఎంపీటీసీ దిడ్ల రాణి, టీడీపీ గ్రామ అధ్యక్షులు దొప్పలపూడి జగదీష్, టీడీపీ నాయకులు కోనేరు శివలీల, కోనేరు నాగేశ్వరరావు, పంచాయతీ ఈవో రామకోటేశ్వరరావు, వీఆర్వో నీల్ కాంత్ పాల్గొన్నారు.

# వరదలోనూ జగన్‌రెడ్డి బురద రాజకీయం!



ఒకవైపు వరదలతో ప్రజలందరూ అనేక ఇక్కట్లు పడుతూ ఉంటే.. వారి ఇక్కట్లు చూసి జగన్ రెడ్డి పైశాచిక ఆనందం పొందుతున్నారు. వరదల వల్ల సర్వం కోల్పోయిన బాధితులకు మనోధైర్యం కల్పించడానికి యావత్ ప్రభుత్వ యంత్రాంగం అహర్నిశలు కష్టపడుతోంది. అనేకమంది దాతృత్వ స్ఫూర్తి ప్రదర్శిస్తూ అనేక రూపాల్లో బాధితులకు అండగా నిలిచారు. ఊహించని పెనువిపత్తు రాష్ట్ర ఆర్థిక రాజధాని విజయవాడను అతలాకుతలం చేసింది. వేలాదిమంది నిరాశ్రయులై వరదల్లో బిక్కుబిక్కుమంటూ పది రోజుల పాటు గడిపారు. విపత్తు నుంచి పూర్తిగా ఉపశమనం లభించలేదు. బాధితుల ఆర్తనాదాలు, గోడును పట్టించుకోకుండా జగన్మోహన్ రెడ్డి బురద రాజకీయాలు చేస్తున్నారు.

వైసీపీ ముఖ్యనేతలు ఇసుక పడవలతో ప్రకాశం బ్యారేజీని కూల్చేందుకు కుట్ర చేశారు. ప్రజలపక్షాన ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాల్సిన ప్రతిపక్షం తన బాధ్యతను విస్మరించి తన వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తోంది. తనకు సెక్యూరిటీ పెంచాలని, తమ నాయకులకు రక్షణ కల్పించాలని ఢిల్లీలో ఆందోళన చేశారు. అదేదో రాష్ట్రానికి నిధులు కావాలని కేంద్రంపై ఒత్తిడి తీసుకువస్తే బాగుండేది. తనకు ప్రతిపక్ష హోదా కావాలని, పాస్ పోర్టు కావాలని, విదేశీ పర్యటనకు అనుమతించాలనే అంశాలపై న్యాయస్థానాలను ఆశ్రయిస్తూ, ఉద్యమాలు చేపడుతున్నారు. బాధ్యత కలిగిన ప్రతిపక్ష నేతగా జగన్ రెడ్డి ఇప్పటివరకు ఒక్క ప్రజాఉద్యమం కూడా చేపట్టలేదు. అధికారంలో వున్నంతకాలం జగన్ తన విధ్వంస కార్యకలాపాలను నిర్వహించడానికే ఎమ్మెల్యేలు, ఎంపీలను వినియోగించారు. వాళ్ళను వీధి రౌడీలకంటే కింద స్థాయికి దిగజార్చారు. తెలుగుదేశం నాయకులను దుర్భాషలాడటానికి, దాడులు చేయడానికి ఉపయోగించారు. విజయవాడకు వరదలు పోటెత్తి ప్రజలు ఇబ్బందులు పడితే.. రెండు రోజులు కూడా ప్రజల కష్టాల గురించి పట్టించుకోకుండా బెంగళూరు వెళ్లి జగన్ రెడ్డి సేదతీరారు.

నందిగం సురేష్ ఏదో స్వాతంత్ర్య సమరయోధుడైనట్లు పరామర్శకు రావడం దారుణం. టీడీపీ జాతీయ కార్యాలయంపై దాడి కేసులో అతను నిందితుడు. అతనిపై ఎన్నో అవినీతి ఆరోపణలు ఉన్నాయి. ఎన్నికల సమయంలో ఈవీఎంను ధ్వంసం చేయడంతో పాటు హత్యాయత్నం కేసులో నెల్లూరు సెంట్రల్ జైలులో ఉన్న మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని పరామర్శించేందుకు జగన్ రెడ్డి జైలుకు వెళ్లారు. వినుకొండలో వ్యక్తిగత కక్షల నేపథ్యంలో జరిగిన హత్యకు రాజకీయ రంగు పులిమారు. హత్యకు గురైన రషీద్ కుటుంబాన్ని పరామర్శించే పేరుతో రాజకీయం చేశారు. జగన్ సొంత జిల్లాలో అన్నమయ్య ప్రాజెక్ట్, పింఛా ప్రాజెక్ట్ లు కొట్టుకుపోయి వందమందికి పైగా చనిపోతే అధికారంలో ఉన్నప్పుడు జగన్ వాళ్లకు ఎలాంటి సాయం అందివ్వలేదు. వారి కష్టాలను పట్టించుకోలేదు. ఇప్పుడు విజయవాడలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నా వారిని కూడా గాలికి వదిలేశారు. వేలకోట్ల ఆస్తులు ఉండి వరద బాధితులకు ఒక్క రూపాయి సాయం చేయకపోగా.. అనేక కేసుల్లో నిందితులుగా ఉన్న వ్యక్తులను ఆయన పరామర్శిస్తున్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో కూడా అలాంటి వారికే పదోన్నతలు కల్పించారు. జోగి రమేష్ కు మంత్రి పదవి దక్కడానికి, నందిగం సురేష్ కు పార్లమెంట్ సీటు దక్కడానికి, మాచర్లలో తురకా కిషోర్ మున్సిపల్ ఛైర్మన్ కావడానికి వారి వారి అర్హతలు హింసా ప్రవృత్తి, నేరమయ జీవితమే కారణం.

తెలుగుదేశం జాతీయ పార్టీ కార్యాలయంపై దాడి ఘటనలో నిందితుడిగా ఉండి రిమాండ్ లో ఉన్న మాజీ ఎంపీ నందిగం సురేష్, విజయవాడ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ భర్త అవుతు శ్రీనివాసరెడ్డిని పరామర్శించేందుకు జగన్మోహన్ రెడ్డి జైలుకు రావడం కొంత ఆశ్చర్యానికి గురిచేసింది. ఆయన మనస్తత్వం తెలిసిన వారికి ఇది ఆశ్చర్యం కాకపోవచ్చు. ఆయనకు వరద బాధితులు మాత్రం కనిపించడంలేదు. ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యత వహించి, ఎవరికి వారు తమ కర్తవ్యాలను నిర్వహిస్తున్నారు. కానీ జగన్ రెడ్డిలో అది ఏమాత్రం కనిపించడం లేదు. ప్రజలు గుణపాఠం చెప్పినా ఆయనలో మార్పు రాలేదు. 75 ఏళ్ల వయసున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు, అధికారులు, ప్రభుత్వ యావత్ యంత్రాంగం బాధితులకు అండగా నిలిచింది.

పదిరోజుల పాటు చంద్రబాబు ఇల్లు వదిలి బస్సులోనే ఉంటూ కలెక్టరేట్ ను తన కార్యాలయంగా మార్చుకున్నారు. పగలు, రాత్రి వరద ప్రాంతాల్లో పర్యటిస్తూ బాధితుల్లో మనోధైర్యం నింపారు. అలుపెరుగకుండా ఆయన పరిగెత్తుతూ అందరినీ పరిగెత్తించారు. ఆయన నిద్రపోలేదు, ఎవరినీ నిద్రపోనివ్వలేదు. ఆయనకున్న పాలనానుభవం, రాజకీయ అనుభవంతో సంక్షోభాలనే అవకాశాలుగా మలచుకున్నారు. ఎప్పుడు ఎక్కడ విపత్తు సంభవించినా ఆయనే ముందుంటూ వచ్చారు. ఉత్తరాఖండ్ వరద బాధితులను ఆదుకోవడంలో, ఒడిశాలో వచ్చిన తుఫాను, హుద్ హుద్ తుఫాను సమయంలో విశాఖలోనే మకాం వేసి బాధితులకు అండగా నిలిచారు. అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే అనేక సమస్యలు చుట్టుముట్టాయి. ఒక సమస్య ముగిసేలోగా మరో సమస్య చుట్టుముడుతోంది. అయినా ఇన్ని ప్రతికూల పరిస్థితుల నడుమ ఎక్కడా ఆత్మస్థైర్యం సడలకుండా ముందుకు వెళ్తున్నారు. ప్రతిపక్ష కుట్రలను ఛేదిస్తూ పాలనను గాడిలో పెడుతున్నారు.

తనవెంట ఉండేవాళ్ళు హంతకులైనా, నేరస్థులైనా వారిని కాపాడుకునేందుకు జగన్ రెడ్డి అహర్నిశలు శ్రమిస్తున్నారు. ఎలాంటి తప్పులు చేసినా మీకు అండగా ఉంటానని తమ పార్టీ శ్రేణులకు సందేశాన్ని ఇచ్చేందుకు తపించిపోతున్నారు. ఇంత దుర్మార్గ పాలన ఏపీలో చూడలేదని జగన్ రెడ్డి చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. తనను దూషించినందుకే టీడీపీ పార్టీ కార్యాలయంపై దాడి చేశారని సమర్థించుకోవడం దేనికి సంకేతం? 2002లో హత్య కేసులో అరెస్టై కర్నూలు జైలులో ఉన్న గౌరు వెంకటరెడ్డిని వైఎస్ రాజశేఖర్ రెడ్డి కలవడం అప్పట్లో సంచలనం రేపింది. ఇప్పుడు జగన్ రెడ్డి కూడా అదే బాటలో పయనిస్తూ తన ఫ్యాక్షన్ మనస్తత్వాన్ని చాటుకుంటున్నారు. సంఘవిద్రోహ శక్తులను కలవడానికి ఆసక్తి చూపుతూ.. రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలిగిస్తున్నారు. విపత్తుల వల్ల ఇబ్బందులు పడుతున్న ప్రజల కంటే.. ప్రజలను చంపేందుకు కుట్ర చేస్తున్న వారిని పరామర్శించేందుకే ప్రాధాన్యత ఇస్తున్నారు. తెలుగుదేశం ప్రభుత్వాన్ని అస్థిర పరిచేందుకు, బురద జల్లేందుకే తన సమయాన్నంతా వెచ్చిస్తున్నారు. రాష్ట్ర ప్రజల పట్ల జగన్ రెడ్డికి ఉన్న సంకుచిత స్వభావం, లెక్కలేనితనం, చిన్నచూపును అందరూ గమనిస్తూనే ఉన్నారు. సరైన సమయంలో తగిన బుద్ధి చెబుతారు. కుట్రలు, కుతంత్రాలు, అసత్యాలు, అర్ధసత్యాలను సోషల్ మీడియాలో, తన సొంత మీడియాలో ప్రచారం చేస్తున్న జగన్ రెడ్డిని ఏపీ కాపాడలేవు. ప్రజలే అంతిమ నిర్ణేతలని గుర్తించాలి.

-మన్నవ సుబ్బారావు
మిర్చియార్డు మాజీ ఛైర్మన్

# వరద విపత్తు నుండి రాష్ట్రాన్ని ఆదుకోవాలి

## ◆కేంద్ర బృందానికి రాష్ట్ర రైతు సంఘాల సమన్వయ సమితి వినతి

విజయవాడ (చైతన్యరథం): రాష్ట్రంలో భారీ వర్షాలతో, వరదలతో ఉమ్మడి 13 జిల్లాల్లో 5 లక్షల ఎకరాల్లో వివిధ పంటలకు జరిగిన నష్టాన్ని అంచనా వేసి విరివిరిగా నిధులు ఇచ్చి వరద విపత్తునుండి రాష్ట్రాన్ని, రైతుల్ని కాపాడాలని ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి కృష్ణాజిల్లాలో వరద ప్రాంతాలకు జరిగిన నష్టాన్ని అంచనా వేయటానికి రాష్ట్రానికి వచ్చిన అనిల్ సుబ్రమణ్యం, రాకేష్ కుమార్, స్కాపే శర్మ కేంద్ర బృందానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతు సంఘాల సమన్వయ సమితి విజ్ఞప్తి చేసింది. బుధవారం మధ్యాహ్నం కంకిపాడు మండలం, మద్దూరు గ్రామానికి విచ్చేసిన ఈ కేంద్ర బృందానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మాజీ మంత్రి, రాష్ట్ర రైతు సంఘాల సమన్వయ సమితి కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు నేతృత్వంలో ప్రతినిధి బృందం పూర్తి వివరాలతో వినతి పత్రం సమర్పించారు. రాష్ట్రంలో ముంపు బారిన పడిన రైతులను, ప్రజలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేసింది. అనంతరం రాష్ట్ర రైతు సంఘాల సమన్వయ సమితి క్యాంపు కార్యాలయం నుండి వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ... ఇటీవల కురిసిన భారీ వర్షాలకు బుడమేరు ప్రధాన వాగు పొంగి దాని పరీవాహక ప్రాంతంలో ముంపు బారిన పడి 5 అడుగుల నీరు రావటం వలన ప్రజలకు తీవ్ర నష్టం జరిగిందని, అలాగే అధిక వర్షాలకు ఉమ్మడి 13 జిల్లాల్లో ఆహార, వాణిజ్య, ఉద్యాన, కూరగాయల పంటలు దెబ్బతిన్నట్లు తెలిపారు. రాష్ట్రంలో నష్టపోయిన రైతుల పంటలకు రుణాలు మాఫీ చేయాలని, గ్రామాల్లో, పట్టణాల్లో నష్టపోయిన పేదలకు కేంద్రం ఉదారంగా సహాయం చేసి పునరావాసానికి నిధులు మంజూరు చేయాలని బుడమేరు డ్రైనుకు శాశ్వత పరిష్కారానికి వెలగలేరు రెగ్యులేటరనుండి గుణదల వరకు స్టార్మ్ వాటర్ డ్రైనుగా అభివృద్ధి చేయటానికి గతంలో ప్రతిపాదించిన 506 కోట్ల నిధులను కేంద్రం మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డి కె బాలాజీ,పెనమలూరు శాసనసభ్యులు బోడే ప్రసాద్ మరియు సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, రైతు సంఘం సీనియర్ నాయకులు వై.కేశవరావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వి. కృష్ణయ్య, కె.ప్రభాకరరెడ్డి, ఆంధ్రప్రదేశ్ కౌలురైతు సంఘం ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య, ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.ఈశ్వరయ్య, కిసాన్ మహసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.హరినాథ్, స్థానిక రైతు నాయకులు దేవినేని రాజా, చెన్నుపాటి శ్రీధర్ ,వెలగపూడి అజాద్,గోగినేని ధనశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల కంటే జైల్లో ఓదార్పులే ముఖ్యమా?

## ◆పచ్చి అబద్ధాలు చెబుతున్న జగన్

## ◆టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ ధ్వజం



విజయవాడ (చైతన్యరథం): విజయవాడలో పది రోజులుగా వరదతో ప్రజలంతా అవస్థలు పడుతుంటే వారికి సహాయపడకుండా జైలులో ఉన్న నేతలను ఓదార్చడమే ముఖ్యమా అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ నిలదీశారు. తెలుగుదేశం జాతీయ కార్యాలయంపై దాడి చేయలేదని, ధర్నా మాత్రమే చేశారని జగన్ సమర్థించుకోవడం సిగ్గుచేటన్నారు. విజయవాడలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గుంటూరు జిల్లా జైలు వద్ద జగన్ పచ్చి అబద్ధాలు చెప్పాడని విమర్శించారు. నందిగం సురేష్ ఏ తప్పు చేయలేదని జగన్ అనడం దుర్మార్గమన్నారు. దాడులు చేసిన వారిని వెనుకేసుకురావడం జగన్‌కు పరిపాటయిందన్నారు. జగన్‌కు తెలియకుండానే తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడి జరిగిందా అని ఆయన ప్రశ్నించారు. పట్టాభి తిట్టినందుకే దాడి చేశారని జగన్ చెప్పటం దుర్మార్గమన్నారు. ప్రకాశం బ్యారేజ్ విధ్వంసానికి జగన్ కుట్రదారుడని ఆయన విమర్శించారు. ఈ కుట్ర వెనుక జగన్, సజ్జల, నందిగం సురేష్, తలశిల రఘురాం తదితరులు ఉన్నారని పోలీసుల దర్యాప్తులో తేలిందని ఆయన తెలిపారు. వైసీపీ రంగులు వేసిన బోట్లు మాత్రమే ఎందుకు ప్రకాశం బ్యారేజీలో కొట్టుకొచ్చి బ్యారేజీని ఢీకొన్నాయని ఆయన ప్రశ్నించారు. ఈ బోట్లు అర్ధరాత్రి సమయంలోనే ఎందుకు వచ్చాయని, దీని వెనక కుట్ర దాగి ఉందని ఆయన విమర్శించారు. ఆ బోట్లను ఇనుప గొలుసులతో కట్టివేసి ప్రకాశం బ్యారేజ్‌ను ఢీకొట్టే విధంగా జగన్ కుట్ర చేశారని ఆయన ఆరోపించారు. గత ఐదేళ్ళలో అన్ని వ్యవస్థలను జగన్ నాశనం చేశారని మండిపడ్డారు. ప్రకాశం బ్యారేజ్‌ను కూల్చే కుట్ర చేశారని, దీనికి కారకులైన వారిపైన దేశద్రోహం కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కేసును సీబీఐకి అప్పగించాలని ఆయన కోరారు. వరదలపై జగన్ పిచ్చివాగుడు వాగుతున్నాడని ఆయన విమర్శించారు. వరదతో జనం విలవిల్లాడుతుంటే జగన్ చంద్రబాబుపై విమర్శలు విషం కక్కుతున్నారని ఆయన మండిపడ్డారు.

# బరితెగించిన గుంటూరు కార్పొరేషన్ అధికారులు

◆ అనుమతులు లేకుండానే ప్రధాన రహదారిపై అడ్డగోలు నిర్మాణాలు

◆ కూల్చివేయాలని డిమాండ్ చేసిన రాష్ట్ర బ్రాహ్మణ చైతన్య వేదిక అధ్యక్షుడు సిరిపురపు శ్రీధర్ శర్మ

అమరావతి (చైతన్యరథం): గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్‌కు కూతవేటు దూరంలో, గాంధీ పార్క్ గోడ ఎదురుగా షాపింగ్ కాంప్లెక్స్ పేరుతో నడిరోడ్డుపై అక్రమ నిర్మాణం



చేపడుతున్నారని వాటిని వెంటనే కూల్చివేయాలని బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు సిరిపురపు శ్రీధర్ శర్మ డిమాండ్ చేశారు. నిత్యం రద్దీగా ఉండే మార్కెట్ ప్రాంతంలో నిర్మాణం కారణంగా భవిష్యత్తులో ట్రాఫిక్ ఇబ్బందులు తప్పవని ప్రజా సంఘాలు గతంలో హెచ్చరించిన కూడా కార్పొరేషన్ అధికారులు పట్టించుకోలేదని శ్రీధర్ మండిపడ్డారు. మున్సిపల్ కాంట్రాక్టర్ మేలు చేయాలన్న ఉద్దేశంతో ప్రజల విజ్ఞప్తులను గాలికి వదిలేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ ఉన్నతాధికారులు, నగర మేయర్ కలసి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నరని, అర్ధరాత్రిక్కు స్లాబ్ వేసేందుకు రహస్యంగా సెంట్రింగ్ చెక్క ఏర్పాటు చేశారని తెలిపారు. గతంలో ప్రధాన రహదారి విస్తరణ నేపథ్యంలో గాంధీ పార్క్ స్థలాన్ని, కూరగాయల మార్కెట్ స్థలాన్ని తీసుకొని ఆ ప్రాంతంలో వెడల్పు అయిన రోడ్డుగా విస్తరణ చేశారని దీంతో ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగలదేన్నారు. ఇప్పుడు ఆ ప్రాంతంలో ఈ నిర్మాణం వల్ల ట్రాఫిక్ సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందన్నారు. ఇంతా తెలిసి కూడా మున్సిపల్ అధికారులు, మేయర్ కలిసి కాంట్రాక్టర్ వద్ద కమిషన్ల కోసం అక్రమ కట్టడాలకు అనుమతులు ఇచ్చారన్నారు. భవిష్యత్తులో మార్కెట్ ప్రాంతంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తితే ఆ నిర్మాణాలను కూల్చివేయాల్సిన పరిస్థితి వస్తుందని, ఇలా ప్రజల సొమ్ము దుర్వినియోగం చేయడం దుర్మార్గమన్నారు. కాంట్రాక్టర్ ఇచ్చే కమిషన్ల కోసం నిర్మాణాలను పూర్తి చేయాలన్న లక్ష్యంతో కార్పొరేషన్ ఉన్నతాధికారులు, మేయర్ ముందుకు వెళ్లడం బాధాకరమన్నారు. ఈ నిర్మాణాలపై ప్రభుత్వం దృష్టి సారించి తక్షణమే నిలిపియేయాలని శ్రీధర్ శర్మ కోరారు. తక్షణమే నిర్మాణ పనులు ఆపకపోతే ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్దఎత్తున ధర్నా నిర్వహిస్తామని అధికారులను శర్మ హెచ్చరించారు.



పిఠాపురం నియోజకవర్గం యు కొత్తపల్లి మండలం నాగులాపల్లి, రమణక్కపేట గ్రామాలలో వరద ముంపు ప్రాంతాల్లో నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ ఎన్.వీ.ఎస్.ఎస్ వర్మ పర్యటించారు. అధికారులతో మాట్లాడి తక్షణం సహాయక చర్యలు చేపట్టాలన్నారు. విష జ్వరాలు పెరుగుతున్న కారణంగా వాటిపై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.



విజయవాడ వరద బాధితులకు బుధవారం టీడీపీ నేతలు నిత్యావసర సరుకులు అందజేశారు. 18 డివిజన్ రాణిగారి తోటలో నివసిస్తున్న రాజస్థాన్, బీహార్ ప్రజలకు బియ్యం, కూరగాయలు, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 18వ డివిజన్ ఇన్‌ఛార్జ్ అమలాపురం ఎమ్మెల్యే అయితబత్తుల ఆనందరావు, స్థానిక ఎమ్మెల్యే తనయుడు గద్దె క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చరిత్ర చూడని వరద ఇప్పుడే చూస్తున్నాం

◆ బాధితులకు అండగా నిలిచిన ప్రతిఒక్కరికి చేతులెత్తి నమస్కరిస్తున్న ఎమ్మెల్యే వెనిగండ్ల



గుడివాడ (చైతన్యరథం): విపత్కర పరిస్థితుల్లో చరిత్ర చూడని విధంగా వచ్చిన వరద ప్రభావంతో నష్టపోయిన బాధితులకు ప్రభుత్వం అందిస్తున్న సహాయానికి తోడుగా చేయూతనందించిన దాతలు స్వచ్ఛంద సంస్థలకు గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము చేతులెత్తి ధన్యవాదాలు తెలియజేశారు. నందివాడ మండలంలో వరద ముంపు గ్రామాల్లో ఎమ్మెల్యే రాము ప్రభుత్వం అందించిన నిత్యవసర సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన తమిరిశ గ్రామంలో నిత్యవసర సరుకుల కిట్లను ప్రజలకు అందజేశారు. అనంతరం మండలంలోని ప్రభుత్వ పునరావాస కేంద్రాల్లో పర్యటించిన ఎమ్మెల్యే రాము... కేంద్రంలో అందిస్తున్న వసతులను పరిశీలించి, ప్రజలకు భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ... ప్రకృతి కోపానికి నష్టపోయిన ప్రజలకు కూటమి నేతలు అందిస్తున్న సేవలు నిరూపమానమని కొనియాడారు. ప్రజలకు మేమున్నామంటూ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అందించిన భరోసాకు అనుగుణంగా కూటమి నేతలు ప్రజలకు చేయూతను అందించేలా చేసిన సేవలు ఎనలేనివన్నారు. నష్టపోయిన ప్రతి ఒక్కరిని ఆదుకునేలా ప్రభుత్వం నుండి మెరుగైన పరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ ఇన్‌ఛార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మండల టీడీపీ అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, బీజేపీ ఇన్ ఛార్జ్ దావులూరి సురేంద్రబాబు, టీడీపీ నేతలు కొల్లి పెద్దబాబు,పిల్లా సాల్మన్ రాజు, ఆర్.ఐ గణేష్, సివిల్ సప్లై డిటి వెంకటేశ్వరరావు, వీఆర్వో రవి, టీడీపీ నేతలు చాట్రగడ్డ రవి, తోట నాగరాజు, దారం కరుణాకర్, తోట శీను, సత్తిబాబు పలు ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# అమిలినేని సాయం చూసి ఆనందం వ్యక్తం చేసిన విజయవాడ ప్రజలు

అత్యంత వెనుకబడిన ప్రాంతం నుంచి ఊహించని రీతిలో సాయం అందిస్తున్న కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబుని చూసి స్థానిక విజయవాడ వరద బాధిత ప్రాంతాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎంతో మంది ఎన్నో రకాల సాయం అందిస్తున్నారు కానీ ఎమ్మెల్యే అమిలినేని మాత్రం వరదబాధితులకు కుటుంబానికి అవసరమైన నిత్యావసరాలు అందించడం అది కూడా నేరుగా ఇంటి వద్దకే వచ్చి ఎమ్మెల్యే, వారి అనుచరులు అందించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# వరద బాధితులకు అండగా నిలుస్తోన్న వసంత

◆ సహాయక చర్యలను వేగవంతం చేసిన వైనం

మైలవరం (చైతన్యరథం): వరద బాధితులకు మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు అన్నీ తానై అండగా నిలుస్తున్నారు. గత 12 రోజులుగా తీవ్రంగా శ్రమిస్తున్నారు. జాతీయ విపత్తును సమర్ధవంతంగా ఎదుర్కోవడంలో కృతకృత్యులయ్యారు. వరద బాధిత సహాయక చర్యల్లో భాగంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు వివిధ ప్రాంతాల్లో బుధవారం పర్యటించారు. వరద బాధితుల సహాయార్థం బ్రిక్స్ అసోసియేషన్ నుంచి రూ.5లక్షల విరాళం, ఎన్.ఆర్.ఐల రూ.1.40 లక్షల విరాళం స్వీకరించారు. ఈ సొమ్ముతో వరద బాధితులను





ఆదుకోనున్నట్లు వెల్లడించారు. దాతలు మరింత మంది ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఇబ్రహీంపట్నం గాజులపేటలో వెయ్యి మంది వరద బాధిత కుటుంబాలకు ఎన్.ఆర్.ఐల సహకారంతో నిత్యావసర వస్తువులను భారీగా అందజేశారు. ఇబ్రహీంపట్నంలో జాకీర్ హుస్సేన్ కళాశాల, ప్రసాదు నగర్లలో పర్యటించి, అక్కడి ప్రజల కష్టాలు స్వయంగా తెలుసుకున్నారు. నష్టం అంచనాలు సిద్ధమైన తర్వాత ప్రభుత్వం నుంచి సాయం అందుతుందని బాధిత ప్రజలకు భరోసా ఇచ్చారు. వరద బాధితులకు గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గల్లా మాధవి తెచ్చిన దుస్తులను, నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. ఇబ్రహీంపట్నం మండలంలోని వరద ప్రభావిత ఈలప్రోలు, జూపూడి గ్రామాల్లో కోనసీమ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సౌజన్యంతో పశుపోషకులకు దాణా, పశుగ్రాసం పంపిణీ చేశారు. ఇబ్రహీంపట్నం మండలంలోని కొటికలపూడి గ్రామంలో ప్రేమధార రైతుల సొసైటీ ఆధ్వర్యంలో వరద బాధితులకు నిత్యావసర వస్తువులను అందజేశారు. మైలవరం నియోజకవర్గంలో వరదల కారణంగా దెబ్బతిన్న రహదారుల మరమ్మత్తులు, చెరువుల గండ్లు పూడ్చివేత తదితర పనులను వేగవంతం చేశారు. ఈ పనులపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తూ అధికారులకు, పార్టీ శ్రేణులకు తగు సలహాలు, సూచనలు ఇస్తూ దిశానిర్దేశం చేస్తున్నారు.

# వరద బాధితులకు వెల్లువలా విరాళాలు

శ్రీశైలం (చైతన్యరథం): నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి పిలుపుతో విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు దాతలు స్వచ్ఛందంగా ముందుకొస్తున్నారు. బుధవారం వేల్పనూరులో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డిని కలిసి సిఎం రిలీఫ్ ఫండ్‌కు ఆత్మకూరు గోల్డ్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులు రూ.3,01,116లు, శ్రీశైలం దేవస్థానం మాజీ ట్రస్ట్ బోర్డు చైర్మన్ వంగాల శివరామిరెడ్డి రూ.1లక్ష, ఎం.ఎం గార్డెన్ యజమాని మోమిన్ మున్నా రూ.25వేలు, అలాగే వెలుగోడు చెంచు కాలని, ఎ.కోడూరు, గుంతకందాల, సంతజుటూరు గ్రామాలకు చెందిన ప్రజలు తమతమ విరాళాలను అందజేశారు. వరద బాధితుల సహాయార్థం ముందుకు వచ్చిన దాతలను గౌరవ శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి అభినందించారు.



# జగన్‌రెడ్డి బెదిరింపు రాజకీయాలకు పాల్పడుతున్నారు

◆ప్రజలు వరదల్లో ఇబ్బంది పడుతుంటే ప్రెస్‌మీట్లు పెట్టి ఆక్రోషం వ్యక్తం చేస్తున్నాడు

◆దళితులపై మొసలి కన్నీరు కారుస్తున్నాడు

◆జగన్‌పై టీడీపీ, జనసేన నాయకుల ఆగ్రహం



అధికారం పోయిన ఆక్రోశంలో జగన్మోహన్ రెడ్డి బెదిరింపు రాజకీయాలకి పాల్పడుతున్నాడు. తాను తాను మళ్ళీ అధికారంలోకి వస్తానని, అధికారంలోకి వస్తే మిమ్మల్ని కూడా ఇదే జైల్లో పెడతానని పగటి కలలు కంటున్నాడు అని టిడిపి జనసేన నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం తవణంపల్లి మండలం జొన్న గురకల గ్రామంలో జరిగిన పత్రిక విలేకరుల సమావేశంలో టిడిపి జనసేన నాయకులు మాట్లాడారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... చంద్రబాబునాయుడు గారు రెడ్ బుక్ ను నమ్ముకున్నారని జగన్ విమర్శలు చేయటం అతని అమాయకత్వానికి మూర?త్వానికి నిదర్శనమని అన్నారు. ఒకపక్క ప్రజలు వరదల్లో ఇబ్బంది పడుతుంటే వైసిపి పార్టీ పక్షాన కార్యకర్తలు ద్వారా సహాయ సహకారాలు అందించాల్సింది పోయి ప్రెస్ మీట్ లు పెట్టి ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నాడు. బెదిరిస్తున్నాడు. వరదల్లో ఇబ్బంది పడుతున్న ప్రజలను ఆదుకోవడానికి మొత్తం ప్రభుత్వ యంత్రాంగం విజయవాడలో కేంద్రీకరించి యుద్ధ ప్రాతిపదికన వరద సహాయం కార్యక్రమంలో పాల్గొంటుంటే. ఎదుర్కోవటంలో రాత్రి పగలు కష్టపడి పనిచేస్తుంటే, ముఖ్య మంత్రి అంతటివాడు కనీసం వినాయక చవితి పండగకు ఇంటికి పోకుండా, కలెక్టర్ కార్యాలయంలో నిద్రపోయి ప్రజలకి సహాయ సహకారాలు అందించి పునరావాస చర్యలు తీసుకుంటుంటే, వైసీపీ కార్యకర్త మూకలు కృష్ణ బ్యారేజ్ పైన తన పార్టీ కార్యకర్తలు ద్వారా దాడి చేయించి ,బ్యారేజ్ ని పగలగొట్టడానికి కుట్రలు పన్నుతున్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయం పైన దాడి చేసిన రౌడీ మూకల్ని అరెస్టు చేస్తే, దళిత నాయకులను వేధింపులు పాల్పడుతుందని, దళితులపైన మొసలి కన్నీరు కారుస్తున్నాడు జగన్. ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దళితుల పైన నరమేధం సృష్టించినటువంటి వ్యక్తి జగన్మోహన్ రెడ్డి. దళితులను చంపి డోర్ డెలివరీ ఇచ్చినప్పుడు దళితులపైన నీ ప్రేమ ఏమయిపోయింది ?డాక్టర్ సుధాకర్ ని పిచ్చివాడిగా ముద్రించి చంపించినప్పుడు దళితులపైన నీ ప్రేమ ఏమయిపోయిందని సూటిగా ప్రశ్నిస్తున్నాం? ముఖ్యమంత్రి పదవిపోవడంతో మతి భ్రమించి మాట్లాడుతున్నాడు. మాట్లాడితే తాను అధికారంలోకి వస్తానని... అప్పుడు మీ అంతు చూస్తానని బెదిరింపు రాజకీయాలకు పాల్పడుతున్నారు. జగన్మోహన్ రెడ్డి బుడ్డ బెదిరింపులకు, ఉడత ఊపులకు ఇక్కడ ఎవరు భయపడేవారు లేరని ఉమ్మడి టిడిపి జనసేన నాయకులు హెచ్చరించారు. చంద్రబాబు నాయుడు గారు తన ఇంటిని కాపాడుకోవడానికి విజయవాడ నగరాన్ని ముంచారని జగన్మోహన్ రెడ్డి మాట్లాడడం అతని అజ్ఞానానికి నిదర్శనం. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వైసీపీ మూకలు బుడమేరు వాగును కబ్జా చేయడం వల్లే వాగుకు గండిపడి ఈరోజు విజయవాడ నగరం నీటిలో మునిగిందన్న విషయాన్ని ప్రజలు గుర్తించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈరోజు మునిగింది విజయవాడ నగరం కాదు! వైసీపీ పార్టీ జగన్మోహన్ రెడ్డి కూడా మునిగారు.ఈ విషయాన్ని జగన్ గుర్తుపెట్టుకోవాలి.ఈ యొక్క ప్రెస్మీట్లో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి మధు యాదవ్ ,మండల జనసేన మండల ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు,జిల్లా క్రిస్టియన్ సెల్ ఉపాధ్యక్షులు గిరిబాబు ,జిల్లా పార్లమెంటు రైతు కార్యదర్శి బాబు నాయుడు, మండల ఎస్సీ సెల్ కార్యదర్శి భాగ్యరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఇట్లు
సప్తగిరి ప్రసాద్
రాష్ట్ర అధికార ప్రతినిధి



## వరద బాధితులకు నిత్యావసర కిట్లను పంపిణీ చేసిన మాజీ మంత్రి దేవినేని ఉమా

వరద బాధితులకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న నిత్యావసర సరుకుల పంపిణీలో భాగంగా విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి సాయిపురం కాలనీలో జరిగిన పంపిణీ కార్యక్రమంలో మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీదేవినేని ఉమా మహేశ్వరరావు పాల్గొని బాధితులకు నిత్యవసరాల కిట్ లను అందజేశారు.



## వరద బాధితులకు అండగా ఉంటాం

◆ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

నందిగామ (చైతన్యరథం): వీరులపాడు మండలంలో అల్లూరు, పెద్దాపురం, జుజ్జూరు, వెల్లంకి గ్రామాల్లో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన చేశారు. ముంపుకు గురైన పంట పొలాలను పరిశీలించారు. దశాబ్దాల కాలంలో ఇటువంటి విపత్తును ఎన్నడూ చూడలేదన్నారు. సీఎం చంద్రబాబు కార్యదక్షత వల్లే నేడు ముంపు బాధితులు ఈ విపత్తు నుంచి గట్టెక్కారని తంగిరాల సౌమ్య అన్నారు. అన్ని స్థాయిల్లో ఉన్న అధికారులు వరద సహాయక చర్యల్లోనే ఉన్నారన్నారు. సీఎం చంద్రబాబు పది రోజుల పాటు కలెక్టరేట్లోనే ఉండి వరద సహాయక చర్యలపై పర్యవేక్షించారన్నారు. వరదల వల్ల అపార నష్టం సంభవించిందన్నారు. లక్షలాది ఇళ్లు నీట మునిగాయని.. మొత్తం వరదల్లో లక్షల మంది ఇబ్బందులు పద్దారన్నారు. పంటలు, రోడ్లు, విద్యుత్, ఇరిగేషన్ వ్యవస్థలు దెబ్బతిన్నాయని సౌమ్య పేర్కొన్నారు. ఇంకా ఎన్యూమరేషన్ కొనసాగుతోందని తెలిపారు. నష్టపోయిన ప్రతి రైతు, బాధితులకు కూటమి ప్రభుత్వం పరిహారం అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు కూటమి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ సవరణ బిల్లుపై కమిటీ వేయాలి

◆కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన బిల్లును వ్యతిరేకిస్తున్నాం

◆గుంటూరు టీడీపీ ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్

గుంటూరు (చైతన్యరథం): పేద ముస్లింల అభ్యున్నతి, అభివృద్ధి కొరకు దాతలు సహృదయంతో విరాళంగా ఇచ్చిన ఆస్తులపై ప్రభుత్వాలు జోక్యం చేసుకోవడం సరికాదని, ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ సవరణ బిల్లు- 2024ను అంజుమన్- ఎ - ఇస్లామియా గుంటూరు వారి తరపున తిరస్కరిస్తున్నామని గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అన్నారు. ఈ బిల్లుకు కేంద్రస్థాయిలో ముగ్గురు నిపుణులచే కమిటీ వేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్రానికి సూచించారని, వెంటనే కమిటీని వేసి అందరికీ ఆమోదయోగ్యంగా వక్ఫ్ ఆస్తులను పరిరక్షించాలని ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ కోరారు. కేంద్రం ప్రవేశపెట్టిన ఈ వక్ఫ్ సవరణ




బిల్లును తిరస్కరిస్తూ నేడు, రేపు నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు నసీర్ ప్రకటించారు. ప్రతి ఒక్కరూ ఈ బిల్లును తిరస్కరిస్తూ క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసి మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంజుమన్ కమిటీ సభ్యులు సైదా, జాహిద్, రఫీ, షరీఫ్, షౌకత్, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# నిరంతర సేవలో ముఖ్యమంత్రి చంద్రబాబు

◆ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర

విజయవాడ (చైతన్యరథం): నిరంతరం సేవ చేయడం అంటేనే ముఖ్యమంత్రి చంద్రబాబుకు అత్యంత ఇష్టమని కష్టాల్లో ఉన్నవారిని ఆదుకోవడం, రాష్ట్రాభివృద్ధి ప్రధాన ఆశయంతో పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు విజయవాడ



క్షత్రియ ఎంటర్ ప్రైనీయర్స్ ఫెడరేషన్ వారి సహకారంతో క్షత్రియ యువజన సంఘం ఆధ్వర్యంలో విజయవాడలో వరద బాధితులకు నిత్యావసర సరుకుల కిట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. వరదలు వచ్చినప్పటి నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అహర్నిశలు కష్టపడుతూ బాధితులకు అండగా నిలిచారని అన్నారు. తాగునీరు వైద్యం, ఆహారం, నిత్యవసర సరుకులు పారిశుద్ధ్యం పనులు తదితర అన్నింటిని పర్యవేక్షిస్తూ బాధితులకు ప్రభుత్వం అండగా ఉందన్న భరోసా కల్పించి త్వరగా కోలుకొనేలా చేశారని ఎమ్మెల్యే అన్నారు. ఏడుపదుల వయసులోనూ రాష్ట్ర అభివృద్ధి ప్రధాన ధ్యేయంగా ఆయన చేస్తున్న కృషి అందరికి ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మాపై జరుగుతున్న దాడుల్ని అరికట్టండి

◆ధర్మవరంలోని రజక సాధికార కమిటీ సభ్యుల వేడుకోలు

ధర్మవరం (చైతన్యరథం): టీడీపీ రజక సాధికార కమిటీ హిందూపురం పార్లమెంట్ కన్వీనర్ మాల్యవంతం నారాయణస్వామి ఆధ్వర్యంలో పట్టణంలో నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ధర్మవరం అర్బన్ వన్ టౌన్ సిఐ నాగేంద్ర ప్రసాద్‌ని, టూ టౌన్ సిఐ రెడ్డప్పని, రూరల్ గ్రామీణ ప్రాంత సిఐ ప్రభాకర్‌ని, ఎస్సై నరేంద్రని మర్యాదపూర్వకంగా కలిశారు. రజకుల సమస్యలు వారిపై జరుగుతున్న దాడులు గురించి అధికారులకు తెలియజేశారు. మాపై జరుగుతున్న దాదులను అరికట్టి భద్రత కల్పించాలని కోరారు. ధర్మవరం పట్టణంలో ఎటువంటి అవాంఛనీయమైన ఘటనలు చోటుచేసుకోకుండా... అసాంఘిక కార్యకలాపాలకు తావులేకుండా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకులేటి నరసింహులు, గంగమ్మ గుడి అధ్యక్షులు కృష్టాపురం మస్తానప్ప, మాల్యావంతం వెంకటేశులు, గోట్లూరు రామకృష్ణ, కొత్తకోట రామంజి, గంగరాజు, వెంకట్ రాముడు, రాధాకృష్ణ, రమేష్, గణేష్, తుంపర్తి వెంకటేష్, అక్కులప్ప, శ్రీనివాసులు, నాగరాజు, భాస్కర, కళ్యాణ్, నారాయణస్వామి, కృష్ణ, రామాంజనేయులు, సాయి, రాజు తదితరులు పాల్గొన్నారు.



# నందిగం సురేష్ నోరు విప్పొద్దనే జగన్‌రెడ్డి ములాఖత్ రాజకీయం

◆ఏనాటికైనా జగన్ సహా అతడి బ్యాచ్

## మొత్తం జైలుకే: ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు



వినుకొండ (చైతన్యరథం): ప్రకాశం బ్యారేజీని కూల్చి లక్షలమంది ముంచాలన్న కుట్ర కేసులో మాజీ ఎంపీ నందిగం సురేష్ నోరు విప్పకూడదనే జగన్ ములాఖత్ రాజకీయం చేస్తున్నారని తెలుగుదేశంపార్టీ సీనియర్ ఎమ్మెల్యే జీవీ అంజనేయులు విరుచుకుపడ్డారు. ప్రజలు విపత్తులో ఉంటే సాధ్యమైన సాయం చేయాల్సింది పోయి మహావిధ్వంసానికి ప్లాన్ చేసి దొరికిపోవడంతో నిజాలు బయటపడకుండా ఉండేందుకే జగన్ పాట్లు పడుతున్నారని చురకలు వేశారు. ప్రకాశం బ్యారేజీకి అంత బరువైన పడవలు ఎలా కొట్టుకు వచ్చాయి అన్న విషయంపై నిన్నటి వరకు అనుమానంగా ఉన్న సంగతులన్నీ జగన్ రెడ్డి చర్యలతో నిజం అని నిరూపణ అవుతున్నాయని స్పష్టం చేశారు. ప్రకాశం బ్యారేజీ కూల్చేసే కుట్ర వెనక ఉన్న దుష్ట చతుష్టయం ముమ్మాటికీ మాజీ సీఎం జగన్, సజ్జల, తలశిల రఘురాం, నందిగం సురేష్ అని బలంగా చెప్పగలమన్నారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో గుంటూరు జిల్లా జైల్లో ఉన్న మాజీ ఎంపీన నందిగం సురేష్‌ను జగన్ ములాఖత్‌లో కలవడంపై ఈ మేరకు కీలక వ్యాఖ్యానించారు. జైల్లో పోలీసులు గట్టిగా అడిగినా తమ పేర్లు ఎక్కడా చెప్పొద్దని సమాచారం చేరవేయడానికే ఆగమేఘాలపై జగన్ ములాఖత్‌కు పరుగులు తీశాడన్నారు. ఇలాంటి వ్యక్తి ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చేశాడని చెప్పుకోవడానికే సిగ్గుగా అనిపిస్తోందని అసహనం వ్యక్తం చేశారు. ఒకవైపు విజయవాడ నుంచి విశాఖ, ఉత్తరాంధ్రప్రజలు వర్షాలు, వరదలతో అల్లాడిపోతుంటే... జగన్ మాత్రం క్రిమినల్స్ ను కాపాడుకోవడం కోసం జైళ్ల చుట్టూ తిరుగుతున్నారని అన్నారు. వైసీపీ లాంటి క్రిమినల్ రాజకీయ పార్టీని, జగన్ లాంటి క్రిమినల్ రాజకీయ నాయకుడిని నా సుదీర్ఘ రాజకీయ జీవితంలో చూడలేదన్నారు. వైసీపీ గొడ్డలి, కుట్రల రాజకీయాలను ప్రజలు ఎన్నికల్లో తిరస్కరించినా అతడి బుద్ధి మారక పోవడం దురదృష్టకరమన్నారు. ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత జగన్ చేసిన తొలి రాజకీయ పర్యటన... నాడు నెల్లూరు జైల్లో ఉన్న మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డితో ములాఖత్ అని... ఇప్పుడు గుంటూరు జైలుకు వచ్చి నందిగం సురేష్ పరామర్శకు వెళ్లాడన్నారు. జగన్ తీరు చూస్తుంటే జైళ్లలో ఉన్న వారితో ములాఖత్ అయినా పరామర్శలు చేస్తున్నాడో... రానున్న రోజుల్లో జైలుకు వెళ్లాల్సి వస్తే ఏ జైలు బావుంటుందో చూసుకుంటున్నాడో అర్థం కావడం లేదని చురకలు వేశారు. రాష్ట్రాన్ని దోపిడీ దొంగల్లా దోచుకున్న నేరాలకు, హత్యా రాజకీయాలు చేసినందుకు... ఏ నాటికైనా జగన్ సహా అతడి బ్యాచ్ మొత్తం జైలుకు పోవడం మాత్రం స్పష్టమన్నారు. ప్రకాశం బ్యారేజీని ఢీకొట్టి ధ్వంసం చేయాలని చూసిన బోట్లపై ఎవరి పేర్లు ఉన్నాయో, ఏ పార్టీ రంగులు ఉన్నాయో, బోటు యజమానుల వెనక ఉన్న చీకటి శక్తులు ఎవరో అన్నీ బయటకు వస్తాయి... తొందర ఎందుకు, ఉలుకుపాటు ఎందుకు అన్నారు. విజయవాడ పోలీసులు అదే పనిలో ఉన్నారని ఎవరెవరు జైలుకు పోవాల్సి వస్తుందో త్వరలోనే చూస్తామన్నారు. ఇదే సమయంలో విజయవాడ వరదల నుంచి దృష్టి మళ్లించాల్సిన అవసరం, అగత్యం కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబుకి లేదన్నారని జీవీ ఆంజనేయులు వ్యాఖ్యానించారు. విపత్తు జరిగిన రోజు నుంచి బాధితులే రోడ్డుపైకి వచ్చి శభాష్ అనే రీతిలో సహాయ, పునరావాస చర్యలు చేపట్టామన్నారు. రికార్డు సమయంలో గండ్లు పూడ్చి... విజయవాడ నగరాన్ని ముంపు నుంచి బయటకు తీసుకు వస్తున్నారనీ తెలిపారు. చేతనైతే ఆ సహాయచర్యల్లో తమవంతు సాయం చేయాల్సింది పోయి నీచమైన బురదరాజకీయాలు చేస్తున్నందుకు ప్రతిఫలం కూడా త్వరలోనే అనుభవిస్తారన్నారు.

# బీసీ వర్గాలను అన్ని విధాలుగా ఆదుకోవాలి

◆జిల్లా కలెక్టర్‌ను కోరిన

## టీడీపీ బీసీ విభాగం సభ్యులు



గుంటూరు (చైతన్యరథం): జిల్లాలో అసంపూర్తిగా మిగిలిపోయిన బీసీ కమ్యూనిటీ హాల్స్, బీసీ భవనాలను పూర్తి చేయాలని జిల్లా టీడీపీ బీసీ విభాగం సభ్యులు బుధవారం జిల్లా కలెక్టర్‌ను కోరారు. జిల్లాలో బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించి వాటిని త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. అనంతరం టీడీపీ జిల్లా బీసీ విభాగం అధ్యక్షుడు వేములకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ... మహాత్మా జ్యోతిరావుపూలె బీసీ గురుకుల భవనాల్లో విద్యార్థులకు ఆధునిక సదుపాయాలు కల్పించాలని, ప్రభుత్వ స్కూల్ యూనిఫాం కాంట్రాక్టు చేనేత సొసైటీలకు ఇవ్వాలని కోరారు. వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిన ఆదరణ పథకాన్ని పునరుద్ధరించి కులవృత్తి దారులకు ఆదరణ పథకం ద్వారా ఆధునిక పనిముట్లు అందించి శిక్షణ ఇవ్వాలన్నారు. మండల నియోజకవర్గ కేంద్రాలలో అవసరం మేరకు చేతివృత్తులు చేసుకునే వారికి కామన్ వర్క్ షెడ్స్, ఫెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. చిరువ్యాపారాలు చేసుకోవడానికి బీసీలకు ప్రాధాన్యతనిచ్చి వారికి షాపులను కేటాయించాలని కోరారు. బీసీ వృత్తిదారులను ప్రోత్సహించేందుకు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి స్వయం ఉపాధికి రుణాలు, వెదురు వృత్తి, నైపుణ్యదారులకు అటవీ, పోలీస్ శాఖల నుండి ఇబ్బందులు లేకుండా గుర్తింపు కార్డులు అందించాలన్నారు. విశ్వబ్రాహ్మణులకు ప్రభుత్వ టింబర్ డిపో నుండి కలప సబ్సిడీకి ఇచ్చి అటవీ శాఖ వేధింపుల నుండి నివారించాలని, పంచాయితీ, మున్సిపాలిటీ షాపింగ్ కాంప్లెక్స్‌లలో నాయీబ్రాహ్మణులకు షాపులు కేటాయించాలని కోరారు. పోలీస్ బార్బర్, హాస్పిటల్ బార్బర్ నియామకం కోసం ఇచ్చిన జీవో నెం. 26 ని అమలు చేయడంతో పాటు...టీటీడీ దేవాలయాలు ఆస్పత్రులు, ప్రభుత్వ కార్యాలయాల్లో వస్త్రాలు ఉతికే కాంట్రాక్టులు రజకులకివ్వాలన్నారు. చెరువులు, దోబీ ఘాట్లపై హక్కులు రజకులకు కల్పించాలన్నారు. చేనేత కార్మికులకు డిజైనింగ్, మార్కెటింగ్‌పై జిల్లా కేంద్రాల్లో శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేసి శిక్షణ ఇవ్వాలి.. జిల్లా వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో చేనేత బజార్లు ఏర్పాటు చేయాలని వేములకొండ శ్రీనివాస్ కోరారు.

టీడీపీ రాష్ట్ర బీసీ విభాగం ప్రధాన కార్యదర్శి మల్లె ఈశ్వరరావు మాట్లాడుతూ... వైసీపీ నేతలు లాక్కున్న క్వారీలను తిరిగి వడ్డెరలకు అప్పగించాలని, పనిముట్లు, జేసీబీలు, బ్లాస్టింగ్ పరికరాలు, క్రషింగ్ మెషీన్లు సబ్సిడీకి ఇవ్వాలని కోరారు. మత్స్యకార వృత్తిపై ఆధారపడిన వారికి పథకాలు అందించాలన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ఉన్న చేపల మార్కెట్లను ఆధునీకరించాలన్నారు. సంచార జాతులకు గుర్తింపు కార్డులు అందించడంతో పాటుగా నీరా కేఫ్ లు ఏర్పాటుకు అనుమతించాలన్నారు. బీసీలకు రాయితీ రుణాలను పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర బీసీసెల్ కార్యనిర్వాహక కార్యదర్శి తుమ్మేటి మురళి, బట్రాజు సాధికార రాష్ట్ర కన్వీనర్ హనుమంతరాజు, ఎంబీసీ సాధికార రాష్ట్ర సభ్యుడు గుమ్మా బాలు తదితర సభ్యులు పాల్గొన్నారు.



విజయవాడ 42వ డివిజన్‌లో బుధవారం ఎమ్మెల్సీ పంచుమర్తి అనూరాధ ఇంటింటికీ వెళ్లి వరదలతో నష్టపోయిన బాధితులతో మాట్లాడారు. ప్రతి ఇంటిలో జరిగిన నష్టాన్ని దగ్గరుండి పర్యవేక్షిస్తూ వారికి జరిగిన నష్టాన్ని అధికారులతో నమోదు చేయించారు.

# ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తం అందించాలి

◆గుంటూరు ఎమ్మెల్యే గళ్ళా మాధవి



గుంటూరు (చైతన్యరథం): ఆపదలో ఉన్నవారికి సాటి మనుషులుగా మన ఆపన్న హస్తము అందించినప్పుడే మన జన్మకు సార్థకమని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు బుధవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గం టీడీపీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే గళ్ళ మాధవి ఆధ్వర్యంలో విజయవాడ వరద బాధితుల కోసం సుమారు 15 లక్షలు విలువ చేసే నిత్యవసరాలు, ఔషధాలు దుప్పట్లు తీసుకెళ్లే వాహనానికి ఎమ్మెల్యే గళ్ళా మాధవి జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... ఒక్క పిలుపుతో విజయవాడ వరద బాధితుల కోసం పశ్చిమ నియోజకవర్గం నుండి అనేకమంది దాతలు తరలివచ్చి వారికి అండగా నిలబడ్డారు. దాతలు ఇచ్చిన నిత్యవసరాలు, ఔషధాలు చీరలు,దుప్పట్లు మొదలగునవి ఒక వాహనంలో నింపి విజయవాడలో ఇంకా వరదలో ఉన్న బాధితుల కోసం, నేరుగా పార్టీ నేతలతో కలిసి వెళ్ళి వారికి పంపిణీ చేయబోతున్నాము. ఇలా ఆపత్కర సమయాల్లో అందరం చెయ్యి చెయ్యి కలిపి సహాయం చేస్తే సాటివారిని కష్టాల్లో నుండి బయట పడవేయగలుగుతాము. ఇంతటి భారీ సహాయానికి తోడ్పాటు అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఈ కార్యక్రమంలో ములకా సత్యవాణి రెడ్డి, ముత్తినేని రాజేష్, దళవాయి కిషోర్, కామినేని చంద్ర, షాహిద్ బాబు,చింతకాయల వెంకట సాయి, శివలీల, నేపాక పద్మ, మీనాక్షి, నంది సరస్వతి, పంచుమర్తి కల్పన, పేరం అనిత, కంచర్ల సాంబశివరావు, ఆడపా బాబు, దాంద్ , ఖర్జూర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు నిత్యావసరాలు అందజేసిన ఎమ్.ఏ షరీఫ్



విజయవాడ (చైతన్యరథం): విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 54వ డివిజన్ వించిపేట గాంధీ బొమ్మ సెంటర్, బాబుల్ ఉలూమ్ మసీదు నందు ఒంగోలు మర్కజ్ మస్జిద్ వారి సహకారంతో వరద బాధితులకు శాసనమండలి మాజీ చైర్మన్, తెలుగుదేశంపార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు జనాబ్ ఎమ్.ఏ షరీఫ్ నిత్యావసరాలు అందజేశారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్.ఎస్. బేగ్, టీడీపీ జాతీయ కార్యాలయ రిసెప్షన్ ఇన్ ఛార్జ్ హస్సన్ బాషా, ఎన్టీఆర్ జిల్లా కార్యాలయ కార్యదర్శి సారిపల్లి రాధాకృష్ణ, ఎన్టీఆర్ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి మీర్జా ముజఫ్ఫర్ బేగ్, మస్జిద్ కమిటీ సభ్యులు టీడీపీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీడీపీ నేత హస్సన్ బాషా మాట్లాడుతూ... ప్రభుత్వం తరఫున అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని, అనేక స్వచ్ఛంద సంస్థలు బాధితులకు అండగా నిలుస్తున్నాయని అన్నారు. చంద్రబాబును ఇప్పుడు వరద బాధితులు దేవుడిలా కొలుస్తున్నారన్నారు. వరద పోయిన అనంతరం అవసరమైన సహాయక చర్యలు ప్రభుత్వం చేపట్టిందని హస్సన్ బాషా పేర్కొన్నారు.